నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శుక్రవారం | మార్చి 14, 2025 | www.navatelangana.com

ఘనంగా ఆతుకూరి మొల్లమాంబ జయంతి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



15వ శతాబ్దంలో కుమ్మర కులంలో ఉద్భయించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి,ఆత్కూరి మొల్లమాంబ జయంతిని గురువారం పద్మావతి కాలం లోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 24 వేల శ్లోకాలతో 7 ఖండాలతో ఉన్న రామా యణాన్ని 871 శ్లోకాలతో 8 ఖండాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సంక్షిప్తంగా,సరళ భాషలో రామాయణాన్ని రచించిన తొలి తెలుగు కవయిత్రి కుమ్మర్ల ఆడపడుచు,ఆత్కూరి మొల్లమాంబ అని కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న అన్నారు.ఆత్కూరి మొల్లమాంబ 15వ శతాబ్దానికి చెందిన మహెూన్నత వ్యక్తి అని స్త్రీలకి విద్య అవసరం లేదన్నారు.అక్షరాస్యత వైపు అడుగులు వేయవలసిన పని లేదని మహిళలను పక్కన పెట్టిన నాటి కాలంలో స్త్రీ కవిత్వం పై, సూద్ర కవిత్వం పూర్తిగా నిషేధ ఉన్న ఆ రోజులలో,సరస్వతీ తనయులుగా ఉన్న స్త్రీలు సాహిత్యంలో ఏమాత్రం తక్కువ కాదని ప్రకృతిని ఆరాధించి సమాజాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరు సాహిత్య ప్రియులేనన్న సత్యాన్ని, అక్షర రూపం చేసింది మహనీయ మూర్తి అని అన్నారు.స్పందించే హృదయం ఉంటే చాలు, సాహిత్యంలో స్త్రీలు కూడ తక్కువ కాదని, నిరూపించింది అంత గొప్ప చరిత్ర ఉన్న కవయిత్రి ముళ్ళ జయంతి కార్యక్రమం అధికారికంగా నిర్వహించాలని కుమ్మర సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుతామని కుల సంఘ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శివరాజు, మాజీ ముడా చైర్మన్ గంజి ఆంజనేయులు, బీసీసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుగాడి శ్రీనివాస్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు సారంగి లక్ష్మీకాంత్,బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్, రజక సంఘంపట్టణ అధ్యక్షుడు దుర్గేష్, గౌరవ అధ్యక్షులు వి. రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప, కోశాధికారి రవి శేఖర్, మహబూబ్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు నాగప్ప, జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొండల్, ప్రధాన కార్యదర్శి గోపాల్, రవికుమార్, మాసయ్య ,వెంకటయ్య ఉపసర్పంచ్ డీలర్ రాజు, నర్సప్ప ,ఆంజనేయులు, బాలచందర్, రామచంద్రయ్య, పోలీస్ డిపార్మెంట్ రాము అన్ని మండలాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు యువకులు పాల్గొన్నారు..

డాక్టర్ చేసే వైద్యానికి ల్యాబ్ టెక్నీషియన్ ఇచ్చే రిపోర్టర్ కీలకం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్



ల్యాబ్ టెక్నీషియన్ ఇచ్చే రిపోర్టు ద్వారానే వైద్యులు రోగికి తదుపరిచిత అందిస్తారని ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ అన్నారు.గురువారం ప్రభుత్వ జనరల్ దవాఖానలో ల్యాబ్ టెక్నీషియన్ డే సంద్భంగా మీటింగ్ హాల్ లో కేక్ కటింగ్ చేశారు.ఈ సంద్భంగా ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ చాలా ఉన్నత ఉద్యోగం అని పేర్కొన్నారు.ల్యాబ్ టెక్నీషియన్స్ ఇచ్చిన రిపోర్ట్ ద్వారానే వైద్యులు రోగికి తదుపరి చికిత్స అందించడంలో కీలకమని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ సునీల్ కుమార్,డాక్టర్ జరీనా,డాక్టర్‌శిరీష, డాక్టర్ దుర్గ, డాక్టర్ శ్వేత,డాక్టర్‌సుష్మ ,సిహెచ్ఓ రాములనాయక్,హెల్త్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కుర్మయ్య కోటేశ్వర్ ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

గ్రామాలు అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం : అల్వాల్ రెడ్డి



నవతెలంగాణ- మిడ్జిల్

గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో ఉన్న అన్ని కాలనీలు అభివృద్ధి కోసం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నిధులు కేటాయించారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వాడ్యాల్ గ్రామంలో స్థానిక నాయకులు వెంకటేష్ గౌడ్, విజయ్ కుమార్ తో కలిసి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో,తండాలలో,అన్ని వార్డులలో సీసీ రోడ్డులు పనులు ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న నాయకులు ప్రజల సమస్యల కోసం పనిచేయాలని పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు కూడా అండగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, నాయకులు, సాయిలు, జహీర్, చిన్న నరసింహ, బిర్ల మల్లేష్, బీరయ్య,మంగలిరాము, నరసింహ,సాయి, రామాచారి వెంకటేష్, పాల్గొన్నారు.

కేంద్ర నిధులతో గ్రామాలాభివృద్ధి చేసుకుందాం

నవతెలంగాణ- మిడ్జిల్

కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామపంచాయతీలు రాజకీయాల కతీతంగా అభివృద్ధి చేసుకుందామని అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాలకు ప్రజలు అండగా నిలవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని రాణి పేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్డు పనులను మండల అధ్యక్షులు నరేష్ నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పల్లె తిరుపతి మాట్లాడుతూగత పది సంవత్సరాలనుండి తెలంగాణలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాయంటే కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులనుండే అని అన్నారు.సీసీ రోడ్లు, వీధి లైట్లు, త్రాగు నీరు కు కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించి అభివృద్ధి కి సహకరించాలని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీగా గెలిచినప్పుడే రాష్ట్రంలో అధికారం లోకి వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిరంజన్, ఉప సర్పంచ్ రామచంద్రయ్య,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు, శేఖర్ రెడ్డి ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు, ఆంజనేయులు,నరేష్ చారి,నాయకులు వెంకటయ్య, బూత్ అధ్యక్షులు దర్శన్ చారి,పెద్దా నర్సింహ, పెంటయ్య, శబీర్, బాల బిరయ్య, చందన్న ఆంజనేయులు ,బుచ్చయ్య పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్,ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామం నుండి కొండాపూర్ రోడ్డు వైపు వస్తున్న ఇసుక ట్రాక్టర్ (ఏపీ22 ఏఎన్ 3725)ను, రుద్రారం శివారులో కొండాపూర్ వైపు వెళుతున్న టిప్పర్ (టీఎస్ 06యుసీ6894) గల రెండు వాహనాలు అనుమతి లేకుండా వెళుతుండగా కానిస్టేబుల్ అశోక్ గౌడ్ హెూంగార్డు గులాం హుస్సేన్ లు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పచెప్పారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ వాహనం యాజమాని మేకల రఘు పై, టిప్పర్ యజమాని గొడుగు యాదయ్య లపై కేసు నమోదు చేసి తహసీల్దార్ కు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

ఘనంగా రాజాపూర్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం...

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు పాఠశాలలో ఫేర్ వెల్ డే నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి.. విద్యాభి వృద్ధికి కృషి చేసిన వారికి ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ రావు, గత ప్రధానోపాధ్యాయులు ఆనంద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ- హన్వాడ

మండలకేంద్రంలో ని ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు గురువారం ఘనంగా నిర్వహించారు హెచ్ఎం గా మాధవ్ ఎంఈఓగా ప్రశాంత్ ,డీఈఓగా జూబియా బేగం తమ బాధ్యతలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం లక్ష్మణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట : మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తీగలపల్లి యందు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.విద్యార్థులు దీక్ష ,ప్రసన్న కలెక్టర్‌గా,.రాకేష్ డీఈఓగా, అఖిల ఎంఈఓగా, అక్షయ శ్రీ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా,స్పందన పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా వ్యవహరించారు. అలాగే చెన్నారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు కలెక్టర్గా బడుగుల వైష్ణవి ఎంఈఓగా బాలేశ్వరి ప్రధాన ఉపాధ్యాయులుగా నార్ల జస్వంత్ 24 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ బృందం, బి శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి ,గోపాల్ గౌడ్,రాములు పి.మహేష్ లు ఉన్నారు. కార్యక్రమాలలో కారుకొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్, సభాధ్యక్షులు ఎం చంద్రశేఖర్,సీనియర్ ఉపాధ్యాయులు రాగిరి నర్సింలు,అరుంధతి. చంద్రమోహన్, పాశం గోపాల్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- మన దేశంలో ఎక్కువ ఆరోగ్య సమస్యలు మహిళలకే ఉన్నాయి
- తినే ఆహారం పౌష్టికంగా ఉండేలా చూసుకోవాలి
- అన్ని దానాల కన్నా విద్య దానం గొప్పది
- గ్రామాల్లో ప్రతి ఒక్కరూ చదువుకోవాలి
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ ప్రతిభ సూచన





నవ తెలంగాణ -మహబూబ్ నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని దేశంలోఎక్కువ ఆరోగ్య సమస్యలు మహిళలకే ఉన్నాయని ప్రతి ఒక్క మహిళా తినే ఆహారాన్ని పౌష్టికంగా తీసుకోవాలని సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండి డాక్టర్ పి ప్రతిభ సూచించారు.మహబూబ్ నగర్ మండలంలోని మాచన్‌పల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, మాచన్‌పల్లి గ్రామ మహిళ సమైక్య సంఘల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు ఈ సెమినార్ మాచన్ పల్లి గ్రామ మహిళా సంఘం అధ్యక్షు రాలు లహరి,మమతచే అధ్యక్షత జరిగింది. సెమినార్‌కు డాక్టర్ పి ప్రతిభ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు భారతదేశంలో క్యాన్సర్ వ్యాధి అత్యధికంగా మహిళలకే వస్తుందన్నారు. ఈ వ్యాధి నాలుగు స్టేజీలుగా ఉంటే మన దేశంలో మూడు, నాలుగవ స్టేజి ల్లో ఉందని తెలిపారు దీన్ని అరికట్టడానికి ప్రతి మహిళకు ముందుగానే పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. దీంతోపాటు నెలసరి సరిగా రాకపోవడం అత్యధిక మంది రెండు మూడు నెలలకు ఒకసారి నెలసరి కావడంతో గర్భం దాల్చలేకపోతున్నారని తెలిపారుదీనికి కారణం మహిళలు తినే ఆహారంలో అనేక మార్పులు వచ్చాయని తెలిపారు. రసాయన ఎరువులతో పండిస్తున్న పంటల వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, ఈ తిండి వల్ల రక్తహీనత పెరుగుతుందని తెలిపారు.రోజుకు గూడ్లు, పాలు, ఆకుకూరలు, అధిక శాతంలో తినాలన్నారు. ప్రతి ఒక్కరి ఇంట్లో చదువు నేర్చుకోవాలని, చదువు దోచుకోవడానికి ఎవ్వరి సాధ్యం కాదన్నారు. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదన్నారు. మన పూర్వీకులు సంఘ సంస్కరణ కర్త బడుగు బలహీన వర్గాలకు విద్యా దానం చేయడానికి సావిత్రిబాయి పూలే దేశంలో మొట్టమొదటి పంతులమ్మగా పేరు ప్రతిష్టలు పొందిందని అన్నారు. ఆమె తన వర్గ ప్రజల్లో ఉన్నవారిని చదివించడానికి రాత్రి బడులు ఎన్నో ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎన్నో అవమానాలకు గురై పల్లెటూర్లలో చదువు నేర్పిన మహా వనిత అని గుర్తు చేశారు. అందరూ చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే పిల్లలు చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందన్నారు. పుట్టినరోజు పార్టీలతో చిన్నచిన్న పిల్లలు మద్యానికి అలవాటు పడుతున్నారని మన ఇంటిలోని పిల్లలందరినీ మనమే చక్కదిద్దుకోవాలని తెలిపారు. మనం సంపాదించే ప్రతి రూపాయిలు పావలా వంతు భద్రపరుచుకోవాలన్నారు. పని ప్రదేశాలలో మహిళలకు ఎలాంటి అపాయం జరిగిన అందరూ కలిసి కట్టుగా వాటి పరిష్కారం కొరకు పాటుపడాలన్నారు.మండల మహిళా సమైక్య ఏపీఎం మాధవి, సీసీ నాగలక్ష్మి, మాచన్ పల్లి గ్రామ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు అరుంధతి, మాజీ సర్పంచ్, రాధిక,ఉపాధ్యాయులు వెంకటేష్, వెంకట్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి హనుమంతు పాల్గొని మాట్లాడారు అనంతరం సీనియర్ మహిళా సంఘం సభ్యులను శాలువాలతో సన్మానించారు కార్యక్రమంలో వివోఏ లు వరలక్ష్మి, రాజ్యలక్ష్మి, మాజీ అధ్యక్షురాళ్ళు చంద్రకళ, మౌనిక, యాదమ్మ మంజుల, లక్ష్మమ్మ లక్ష్మీదేవి, బోయ పద్మమ్మ, శివ లీల, వెంకటమ్మ ఈశ్వరమ్మ మహిళా సంఘాల సభ్యులు ఆశావర్కర్లు, అంగన్వాడీ ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారం పనులు పూర్తి చేయాలి:ఎంపీడీవో

నవతెలంగాణ -నవాబ్‌పేట

ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోమాల గ్రామంలో చేస్తున్న ఉపాధి పనుల్లో భాగంగా ఉపాధి కూలీల పనితీరును ఏపీవో జ్యోతి సమక్షంలో పరిశీలించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్,రాజేందర్ రెడ్డి తదితరులున్నారు

6 గ్యారంటీలను కాంగ్రెస్ అమలు చేయాలి : సీపీఐ(ఎం)

- డబుల్ బెడ్ రూం లలో సమస్యలు పరిష్కరించాలి
- గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సమస్యలు..
- పట్టించుకోని అధికారులు
- ప్రజా సమస్యల పట్ల క్షేత్రస్థాయి ఉద్యమం







నవ తెలంగాణ -మహబూబ్ నగర్

వీరన్నపేట చక్కని రాయి దగ్గర ఉన్న సమస్యలు పరిష్కరించాలని గురువారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. చాలా సమస్యలు సర్వే బృందం దృష్టికి వచ్చినట్లు నాయకులు వెల్లడించారు. వీరన్నపేట దాటిన తర్వాత మెయిన్ రోడ్డు పొంటి లైట్లు లేక అనేక ఇబ్బందులు జరుగుతున్నాయని, పండ్లపై డబుల్ బెడ్ రూమ్లా దగ్గరికి వస్తుంటే కుక్కలు గుంపుగా ఉండి బండ్లపై వస్తున్న వారిని కరుస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కిల్లె గోపాల్ నల్లవెల్లి కురుమూర్తి లు తెలిపారు. డబల్ బెడ్ రూమ్ల దగ్గర లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీలు జామ్ అయ్యి రోడ్లపై పారుతున్నాయన్నారు. స్తంభాలు పాతారు వైర్లు గుంజడం మరిచారని అన్నారు. వెంకటేశు ఇంటి పని వారిలా సంఘం నాయకుడు మిషన్ భగీరథ మంచినీళ్లు రావడం లేదని అన్నారు. ఈ కాలనీలో తూర్పు పడమర రోడ్లు నిర్మించలేదని అన్నారు. ఇదే కాలనీలో 13/7/2020 కేటీఆర్ మహబూబ్నగర్ వచ్చినప్పుడు ఆఫీసులో 34 మందికి డిప్పు తీశారని వారిని ఖాళీ చేయ మంటున్నారని, అక్కడ కురుమయ్య అనే బాధితుడు సర్వే బృందం ముందు వాపోయాడు.వీటితోపాటు ఇంకా అనేక సమస్యలు సర్వే బృందం దృష్టికి వచ్చా యన్నారు.వాటిని పరిష్కరించేంతవరకు ఊరుకోదని అన్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బొల్లె చంద్రకాంత్, నాయకులు రాజ్ కుమార్, గోపాల్, మధు, రామకృష్ణ,సత్తయ్య, కృష్ణయ్య సర్వే బృందంలో పాల్గొన్నారు.

జడ్చర్ల : ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు, జిల్లా నాయకులు పి జగన్‌అన్నారు. జడ్చర్ల మండలం లింగంపేట్ గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమస్యల పైన సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు 150 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకోగా 32 మంది లబ్దిదారులకు లిస్టులో పేర్లు వచ్చాయన్నారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో ఇల్లు లేని నిరుపేదలు సొంత స్థలం ఉండి కూడా కిరాయి ఇండ్లలో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వారికి తప్పనిసరి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రైతు భరోసా గ్రామంలో పూర్తిస్థాయిలో అమలు జరగలేదని రుణమాఫీ పెద్ద స్థాయిలో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ముఖ్యంగా పది,ఇంటర్ ,డీగ్రీలు పూర్తిచేసి యువకులు ఆటో కార్మికులుగా,మెకానిక్ షెడ్లలో పనిచేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఉపాధి పని ఇప్పటివరకు జరగకపోవడం ఈజీఎస్ సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామ ప్రజలను సమీకరించి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని డిమాండ్ చేశారు. సర్వే కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పి సాయిలు, ఇ. యాదయ్య, వి. శ్యాంసుందర్, పి. నర్సింలు, పి విజయ్, పి, జగన్, ప్రసాద్ పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని పార్లమెంట్లో మాట్లాడిన బిజెపి ఎంపీ డీకే అరుణ వైఖరిని ఖండన



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్


ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వీరిని ఎస్టీ జాబితాలో కలపాలని బీజేపీ వైఖరిలో భాగంగా మహబూబ్ నగర్ బీజేపీ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ బుధవారం పార్లమెంట్లో మాట్లాడటాన్ని తెలంగాణ గిరిజన సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే భీమ్లా నాయక్, ఎస్.చందర్ నాయక్ లు తీవ్రంగా ఖండించారు. బిజెపి పార్టీ తన రాజకీయ అవసరాల కోసం గతంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు ద్వారా గిరిజన తెగలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టింది. మళ్లీ ఇప్పుడు గిరిజన తెగలకు బీసీ కులాల్లోని వాల్మీకి బోయల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది. గిరిజన తెగల జాబితాలో కలపాలంటే ఆర్థిక వెనుకబాటు ఒక్కటే ప్రామాణికం కాదన్న విషయం డీకే అరుణ గారికి తెలియదని కాదు. గిరిజన తెగల జాబితాలో ఒక కులాన్ని కలపాలంటే రాజ్యాంగ బద్ధంగా నియమించిన అనేక కమిషన్లు కొన్ని లక్షణాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పాయి.ఈ నివేదికను 2007లోనే ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి నివేదిక సమర్పిందన్నారు. తిరిగి తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా చేల్లప్ప కమిషన్ ద్వారా అధ్యయనం చేయించి అసెంబ్లీలో తీర్మానం చేయించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు బుద్ధి చెప్పారు.ఇప్పటికే ఉన్న గిరిజన తెగల్లో ఆర్థిక అసమానతలు పెరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడుతున్న నేపథ్యంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలనే డిమాండ్ గిరిజన తెగల ఉనికికే ప్రమాదం ఉందన్నారు.

గుట్టుగా కలప రవాణా

- అటవీ ప్రాంతంలో 20 ఎకరాలాకే రేంజ్ అధికారులు ఆదేశం
- 3,4 లారీలు కలపను అమ్మినట్టు రైతుల ఆరోపణ







నవతెలంగాణ మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ అటవీ రేంజ్ పరిధిలో అటవీ సంబంధించిన అక్రమ కలప రవాణా జోరుగా సాగుతుంది. మొక్కలు పెంచమని అనుమతి ఇస్తే అక్కడ ఉన్న ఇంతకుముందు మొక్కలను జేసీబీ ,హిటాచిలతో తొలగించి,లారీల ద్వారా అక్రమంగా రవాణా చేసి అమ్ముకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది... మహమ్మదాబాద్ అటవీ రేంజ్ పరిధిలోని జూలపల్లి అటవీ ప్రాంతంలో కొనసాగుతుంది. అక్కడి సెక్షన్ అధికారి అనుకున్నదే చేస్తారని రైతులు తెలిపారు.కలప రవాణా కోసం అనుమతులు ఉన్న ఆయన చేయి తడపంది లారీలు ముందుకు కదలవని పలువురు ఆరోపించారు. జూలపల్లి అడవి ప్రాంతంలో మొక్కలు పెంచాలని లక్ష్యంతో ముళ్ళ పొదలను, పనికిరాని చెట్లను తొలగించాలని అటవీ ప్రాంతంలో 20 ఎకరాలు చదును చేయమని రేంజ్ అధికారులు ఆదేశిస్తే, అదే అలుసుగా తీసుకొని అక్కడ ఉన్న నీలగిరి, ఇతర చెట్లను తొలగించి అమ్మకానికి పెట్టిన ఘనుడు ఆ అధికారిలని తెలిపారు. ఇప్పటికే 3,4 లారీలు కలపను అమ్ముకున్నట్లు అక్కడ కూలీలు,సమీప రైతులు ఆరోపిస్తున్నారు. తాజాగా 4,5 రోజుల క్రితం కల్పను తరలిస్తుండగా ఆమనగల్ రేంజ్ పరిధిలో అక్కడి అధికారులకు పట్టుబడింది. లారీ డ్రైవర్ ను విచారించగా మహమ్మదాబాద్ రేంజ్ పరిధిలో జూలపల్లి అటవీ ప్రాంతం నుంచి వచ్చిందని చెప్పడంతో జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో విచారణ కొనసాగుతుండగానే సెక్షన్ అధికారి..లేబర్ ను పెట్టిన పెట్రోల్ పోసి చెట్ల మొదలు, పొదలను బొడ్డే వేసి తగలబెట్టేస్తున్నారు. ఇది విమర్శలకు దారి తీస్తున్నది. అదేవిధంగా సెక్షన్ అధికారి ఎంతైనా ఖర్చు భరిస్తానని నాపై రవోద్దన్నారు. రాని యాజమాని ఒత్తిడి గురువారం యాజ మానిని పిలు పుంచుకోని మాటాడారని సమాచారం.

ఫారెస్ట్ లో కట్టెలు కొట్టినది వాస్తవం

ఫారెస్ట్ లో కట్టెలు కొట్టినది వాస్తవం, ఆమనగల్ రేంజ్ లో లారీ దొరికింది వాస్తవం జిల్లాస్థాయి అధికారులు విచారణ చేస్తున్నారు.ప్లాంటేషన్ కు వెళ్లి పరిశీలించాను.కట్టెలు తగలబెట్టరాదు. ప్లాంటేషన్ పనులు ఆపాలి.జిల్లా అధికారులు విచారణ కొనసాగుతుందని అక్కడున్న సెక్షన్ అధికారికి సూచించారు.

మహమ్మదాబాద్ రేంజ్ అధికారి అబ్దుల్ హై

గణప సముద్రం ముంపు రైతులకు ఎకరాకు 40 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డి జబ్బార్



నవ తెలంగాణ- వనపర్తి

ఘన సముద్రం రిజర్వేర్ గా మార్చడం ద్వారా రైతులు కోల్పోతున్న విలువైన భూములకు ఎకరాకు 40 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, అదేవిధంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం అన్ని వసతులను సమకూర్చాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గణపురం మండల కేంద్రంలోని ఘనపసముద్రం రిజర్వాయర్ భూ నిర్వాసితుల పోరాట కమిటీ కన్వీనర్ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ఎండి జబ్బార్ మాట్లాడారు. గణ సముద్రం రిజర్వాయర్లో 625 ఎకరాల భూమిని వెయ్యి మందికి పైగా రైతులు భూములను కోల్పోయి నిరాశ్రయులయ్యారని తెలిపారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా నష్టపోయిన రైతులకు భూముల నష్టపరిహారం ఇవ్వకుండా రిజర్వాయర్ నిర్మాణ పనులు చేయటం ఏమిటి అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సర్వం కోల్పోయిన గణపురం, వెంకటంపల్లి, అల్లమాయపల్లి గ్రామాల రైతులను, వ్యవసాయ ఆధారితమైన కూలీలను 18 ఏండ్లు నిండిన యువతి, యువకులను చట్టం ప్రకారం ఆదుకోవాలని ఆయన కోరారు. పాలకులు 2013లో చట్టం చేసి ఆ చట్టాన్ని అమలు చేయకుండా అన్యాయం చేయడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకపోతే రైతులతో కలిసి సమరశీల పోరాటం చేసి ప్రభుత్వాన్ని మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సహకార జిల్లా యూనియన్ డైరెక్టర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవేందర్, మాజీ జెడ్పిటిసి సామ్య నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొడుగు సత్యనారాయణ, గ్రామ నాయకులు పోలిశెట్టి ప్రతాప్ పాల్గొన్నారని ఘనప సముద్రం రిజర్వాయర్ భూ నిర్వాసితుల కమిటీ కన్వీనర్ రాళ్ల కృష్ణయ్య తెలిపారు.

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు

నవతెలంగాణ - వీపనగండ్ల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. చిన్నంబాయి మండల పరిధిలోని బెక్కెం బె క్యా మ్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీల దగ్గరికి వెళ్లి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ఉపాధి కూలీలకు రోజు కూలీలు కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువులు, మంచి నూనె , చింతపండు అన్ని రకాల నిత్యవసర వస్తువులు రోజురోజుకు పెంచుతుందన్నారు.రోజు కూలి 600 రూపాయలు 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు కేంద్ర బడ్జెట్ను సవరించి కూలీలకు కేంద్ర బడ్జెట్లో 86 వేల కోట్లు నుంచి 2 లక్షల 26 వేల కోట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శంకర్ , హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

నవ తెలంగాణ -వనపర్తి రూరల్

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు మాథ్స వన్ బి, జ్వాల జీ1, హిస్టరీ 1 పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయని 5802 మంది విద్యార్థులుగాను 5559 మంది విద్యార్థులు హాజరయ్యారని, 23 మంది విద్యార్థులు గై హాజరయ్యారని ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు ప్యాడ్ల అందజేత

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్ సామాజిక కార్యకర్త మంద అక్కమ్మ 2వ కుమారుడికి కూతురు పుట్టినసందర్భంగా మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ సార్ తూర్పుంటి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో 96 ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.

ప్రెస్ క్లబ్ నిర్మాణానికి 5 లక్షల నిధులు మంజూరు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి 5 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్ తెలిపారు. పురాతన భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరగా వనపర్తి ఎమ్మెల్యే 5 లక్షల మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తుల సహకారం.

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మొట్లంపల్లి గ్రామంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ.. నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమనిపేర్కొన్నారు. గ్రామంలో దొంగతనాలు జరిగిన సందర్భంలో దోషులను పట్టుకోడానికి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులు 1,12,000 రూపాయలను గ్రామంలో ఏర్పాటు చేయుటకు సీసీ కెమెరాల టెక్నీషియన్ శ్రీనివాసులు అందివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పండ్ల తోటలకు దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ వీపనగండ్ల.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2025 ,26 ఆర్థిక సంవత్సరానికి పండ్ల తోటలు పెంపకానికి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని ఏపీవో శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో మామిడి, బత్తాయి, నిమ్మ ,మునగ, ఆయిల్ పామ్ కొబ్బరి, డ్రాగన్ ఫుడ్స్ తోటలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలోని ఆసక్తి గల రైతులు 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ జాబ్ కార్డు ఆరోవర్ పత్రాలు, తోటలు పెంచే సైట్ ఫోటో, పాస్ ఫోటో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మండలం బున్యాదిపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు నాగశేషులు మాట్లా డుతూ విద్యార్థుల క్రమ శిక్షణతో మెలు గుతే జీవితం లో ఉన్నత శిఖ రాలు చేరు కోవచ్చని అన్నారు.పాఠశాల హెడ్మాస్టర్గా భాను ప్రకాష్ ,ఉపా ధ్యాయులుగా సింధు శ్రీ ,ప్రణీత ,సిద్దు, అభిరామ్, అభిలాష్, ఆకాష్, ఋషి కుమార్, చరణ్ ,తరుణ్, కీర్తి , గౌతమి, హర్షవర్ధన్ అయ్యారు.ఈ కార్యక్రమంలో ఈ పాఠశాలలో గతంలో ప్రధానో పాధ్యాయులుగా పనిచేసిన విశ్రాంత ఉపాధ్యాయులు మైనద్దీన్, ఉపాధ్యా యులు దామోదర్ పాఠశాల ఉపాధ్యాయులు దయానంద్ దొడ్ల, దుర్గాప్రసాద్, నవాజ్, ఎల్లమ్మ పాల్గొన్నారు.

మండ్ల పవన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ- మదనాపురం



కొత్తకోట మండలం వడ్డెవాట గ్రామానికి చెందిన మండ్ల పవన్ కుమార్ ఇటీవల జరిగిన గ్రూప్-1లో సత్తా చాటారు.గురువారం నాడు మదనాపురం మండల మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్,మండల బీఆర్ఎస్ నాయకులు కొత్తకోట మండల కేంద్రంలోని మండ్ల పవన్ కుమార్ ఇంటిలో శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. సీఐ కార్యాలయంలో రైటర్ గా విధులు నిర్వహించిన పవన్ కుమార్ గ్రూప్ వన్ లో మంచి ఫలితాలు సాధించి ఉత్తమ ప్రతిభతో లక్ష్యాన్ని చేరడం అభినందనీయమని కొనియాడారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, దుప్పల్లి మాజీ సర్పంచ్ చుక్క శివశంకర్,మదనాపురం అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,వడ్డెవాట గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీకాంత్ రెడ్డి,పవన్ కుమార్ తల్లితండ్రులు ఉన్నారు.

చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి

- మున్సిపల్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవ తెలంగాణ- వనపర్తి



జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ ప్రహరీ గోడ పక్కన గత 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారులు జీవిస్తున్న వారికే అడ్డాలు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి ఎం. పరమేశ్వర చారి పాల్గొని ప్రశాంగించారు. గత 40 సంవత్సరాలుగా పాలిటెక్నిక్ ప్రహరీ గోడ పక్కన డ్రైనేజీ పై డబ్బాలు వేసుకుని జీవించారు. రోడ్డు వెడల్పు లో భాగంగా బలవంతంగా డబ్బాలు తొలగించారు. మున్సిపల్ అధికారులు తొలగించే సమయంలో మూడు నెలలలో మళ్లీ మీ డబ్బాలు మీకే వేయిస్తామని హామీ ఇచ్చారు. కానీ నాలుగు సంవత్సరాలు అయినా డబ్బాలు వేయించలేదన్నారు. కానీ రోడ్డు వెడల్పు లో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన పానగల్ రోడ్డులో, జిల్లా ఆస్పత్రి పక్కన, ఎన్టీఆర్ కళాతోరణం చుట్టూ, రాజీవ్ చౌక్ లో రోడ్డు వెడల్పులో భాగంగా తొలగించిన డబ్బాలను మున్సిపాలిటీ నుండి డబ్బాలు వేయించి కిరాయిలకు ఇచ్చారన్నారు. ఆత్మకూరు పట్టణంలో రోడ్డు వెంట డబ్బాలు వేయించి మున్సిపాలిటీ నుండి కిరాయిలకు ఇచ్చారన్నారు. అదే పద్ధతుల్లో పాలిటెక్నిక్ ప్రహరీ గోడ పక్కన డబ్బాలు వేసుకొని జీవిస్తున్న వారికి తిరిగి డబ్బాలు వేయించి మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందన్నారు. చిరు వ్యాపారులకు జీవనం సాగుతుందన్నారు. కావున పాలిటెక్నిక్ కూడా ఆనుకొని ఉన్న డ్రైనేజీ పై డబ్బాలు వేయించి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. లేనిచో 60 కుటుంబాలు వీధిన పడి రోడ్డుపై పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ సభ్యులు జి. బాలస్వామి, గంధం గట్టయ్య, ఎల్. బిసన్న ,నందిమల్ల రాములు, చిరు వ్యాపారుల సంఘం నాయకులు అధ్యక్షులు కే. భాస్కర్, కార్యదర్శి రామస్వామి, ఉపాధ్యక్షులు బాలే సాబ్, కోశాధికారి చంద్రుడు, నాయకులు రవీందర్, సత్యం, నాగరాజు, షేక్షావలి, జి. రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రమిత, అసంక్రమిత వ్యాధులను నిర్మూలించాలి: కలెక్టర్

నవ తెలంగాణ- వనపర్తి



జిల్లాలో సంక్రమిత, అసంక్రమిత వ్యాధులను నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు. క్షయ వ్యాధి, మధుమేహం, వేసవి కాలంలో వచ్చే వడదెబ్బలను అరికట్టేందుకు వైద్య శాఖ ద్వారా చేపడుతున్న చర్యల పై గురువారం కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. మిషన్ మధుమేహ ద్వారా జిల్లాలోని 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మధుమేహం వ్యాధిని ముందుగానే గుర్తించి వ్యాధి నివారణకు అవగాహన, మందులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో 40 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికీ నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు ఇప్పటి వరకు దాదాపు 70 శాతం పూర్తి అయ్యిందని మిగిలినవి మార్చి 25 లోపు పూర్తి చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. జిల్లాలో మధుమేహం బారిన పడకుండా ఉండటానికి, వచ్చినవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లలో మార్పులు, వ్యాయామం పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే కాకుండా గోడపత్రికలు చేయించి ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అనుమానిత లక్షణాలు ఉన్న క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియ వందశాతం పూర్తి చేయాలని ఏ ఒక్క అనుమానితున్ని వదిలిపెట్టవద్దని కలక్టర్ ఆదేశించారు. దాదాపు 99 శాతం ప్రక్రియ పూర్తి అయ్యిందని మిగిలిన ఒక్క శాతం సైతం త్వరలో పూర్తి చేస్తామని ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్. సాయినాథ్ రెడ్డి, డాక్టర్ రామచంద్ర రావు, డాక్టర్ పరిమళ, బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం



నవతెలంగాణ -పెబ్బేరు

వనపర్తి నియోజకవర్గ ప్రజలపై శ్రీ రంగనాథుని ఆశీస్సులు ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి అన్నారు. గురువారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీరంగ నాయక స్వామి రథోత్సవాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కృష్ణదేవరావుతో కలిసి ప్రారంభించారు. శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా వనపర్తి సంస్థానాధీషులు ప్రతి సంవత్సరం సాంప్రదాయబద్ధంగా నిర్వహి స్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లా డుతూ వనపర్తి నియోజకవర్గంలోని శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరుపు కోవడం జరుగు తుందన్నారు. వనపర్తి సంస్థానాధీషులు సాంప్ర దాయ బద్ధంగా ఘనంగా నిర్వహిస్తారన్నారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా 30 అడుగుల ఎత్తు ఉండే రతాన్ని ప్రత్యేకంగా ఊరేగించడం ఆన వాయితీగా వస్తుంది శ్రీ రంగనాయక స్వామి రథోత్స వంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం జరి గింది. శ్రీరంగాపురం మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ గాని రోడ్లు, పార్కులు గాని రిపేరు చేయ వలసి ఉంది మంత్రి జూపల్లి కృష్ణారావు సహకా రంతో ఒక కోటి 50 లక్షలు తో మినీ ట్యాంక్ బండ్



గాని చరిత్ర ఆత్మక దేవాలయం చుట్టూ టూరిజం డెవలప్మెంట్ చేయవలసి ఉంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సహకారంతో శ్రీరంగాపురం దేవాల యానికి 10 కోట్లు కావాలని రిక్వెస్ట్ చేశారు.త్వరలోనే వనపర్తికి సీఎం వచ్చినప్పుడు టెంపుల్ పరిసరాలను అన్ని డెవలప్మెంట్ చేయడానికి కృషి చేస్తానని విలేకరులకు వెల్లడించారు.ఈ కార్యక్ర మంలో శ్రీరంగాపురం, పెబ్బేరు మండల ప్రజలు భక్తులు జిల్లా నాయకులు మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలని వినతి

నవతెలంగాణ- వీపనగండ్ల

మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎంపీడీవో శ్రీనివాసరావుకు , డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటయ్య, మహేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెల వేతనాలు అందక కుటుంబాన్ని పోషించలేక ఇబ్బందులు ఎదురుకోవడం జరుగుతుందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో 12న మండల కేంద్రాల్లో బిక్షాటన కార్యక్రమం 18న జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్ర మంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం మండల ఉపాధ్యక్షులు రాజబాబు నీ దగ్గర గ్రామపంచాయతీల కార్మికులు గోవిందు ,శివుడు, లక్ష్మయ్య ,ఈశ్వరయ్య, గంగమ్మ,బాలనాగమ్మ ,ఎల్లమ్మ,పాల్గొన్నారు

సిలిండర్లకు అదనపు చార్జీల వసూళ్లు నిలిపేయాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- వనపర్తి



ఏజెన్సీల పరిధిలో పదిలో పంపించేస్తున్న సిలిండర్లకు అదనపు చార్జీలను వసూళ్లను నిలిపి వేయాలని సీపీఐ(ఎం)టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారత్ గ్యాస్, బాలాజీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి మాట్లాడుతూ ఏజెన్సీ వారు ఐదు కిలోమీటర్ల వరకు గ్యాస్ సిలిండర్ ధర ఎంత ఉంటే అంతే తీసుకొని డెలివరీ చేయాల్సి ఉన్న అదనంగా 50- 60 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని విమర్శించారు.తక్షణమే వారి ఆలోచన మార్చుకొని ప్రజలకు గ్యాస్ సిలిండర్ ధర ఎంత ఉంటే అంతే తీసుకొని సిలిండర్ల డెలివరీ చేసి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజలను సమకూర్చి పెద్ద ఎత్తున ధర్నా, నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా సిలిండర్డెలివరీ చేసే డెలివరీ బాయ్ కి ఏజెన్సీ వారు ఒక సిలిండర్ కు ఐదు రూపాయలు మాత్రమే ఇస్తున్నారన్నారు. డెలివరీ బాయ్ బండి వారిదే బండికి పెట్రోల్ వారిదే ఆ విధంగా రోజుకి 40 సిలిండర్లు డెలివరీ చేసిన 200 రూపాయలు మాత్రమే డెలివరీ భాయ్ కివస్తున్నదన్నారు.అది కాకుండా డెలివరీ బాయ్ కి కూడా సరైన వేతనం ఇవ్వాలని ఏజెన్సీ వారు మాత్రం ఒక సిలిండర్ బండి లోడు 300 సిలిండర్లు వస్తే వారి కమిషన్ మాత్రం 18 వేల రూపాయలు వస్తుంది అన్నారు. ఆపై ఇంకా ఎంత కమిషన్ ఉన్నదో డెలివరీ బాయ్ కి మాత్రం ఐదు రూపాయలు ఇవ్వడం ఉదాహ రణమన్నారు. కార్యక్ర మంలో టౌన్ కమిటీ సభ్యులు డి కురుమయ్య, జి. బాలస్వామి, గంధం గట్టయ్య, గంధం మదన్, ఏ.రమేష్,ఎల్. బీసన్న, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

నవతెలంగాణ -పాన్‌గల్



విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లిటిల్ స్టార్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ శేఖర్ యాదవ్, ఆంజనేయులు అన్నారు. పాన్‌గల్ మండల పరిధిలోని పిల్లల పల్లి గ్రామంలో లిటిల్ స్టార్ పాఠశాలలో ఘనంగా పరిపాలన దినోత్సవం వేడుకలను విద్యార్థులు నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఐ తోటి విద్యార్థులకు విద్యను బోధించారు ప్రతిభ ప్రతిభ కనపరిచిన కనపరిచిన విద్యార్థులకు సీనియర్ జర్నలిస్ట్ ఎం బాలయ్య నాయక్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అభివృద్ధికి, మార్పు కోసం కృషి చేయాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని కొనియాడారు 25 సంవత్సరాల నుండి లిటిల్ స్టార్ పాఠశాల హలో విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.,

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి: సీఐటీయూ

నవతెలంగాణ వనపర్తి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18వేలు ఇవ్వాలని సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సునీత అన్నారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా విస్తృత సమావేశం గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డి గిరిజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ వన పర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇస్తామని చెప్పారన్నారు. కానీ నేటికీ అమలు చేయకుండా ఆశ వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారన్నారు. ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశంలోనైనా ఆశ వర్కర్లకు వేతనం నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు శాంతమ్మ, మంజుల, రాగమ్మ, జ్యోతి, రాధా, చెన్నమ్మ సుమతి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు మంజూరులో జాప్యం తగదు : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- వీపనగండ్ల.

కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన వారికి మంజూరు చేయడంలో జాప్యం తగదని మండల కార్యదర్శి వెంకటేష్ అన్నారు. చిన్నంబాయి మండల పరిధిలోని గూడెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంకేంటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో తెలుగు పద్మమ్మ భర్త చనిపోయి కొన్ని సంవత్సరాలు అవుతుంది ఆమెకు సెంటు భూమి గానీ, సొంత ఇల్లు లేక గ్రామంలోని కమిటీ హాల్ లో కుమారుడుతో నివాసం ఉంటుంది. భర్త చనిపోయిన పెన్షన్ కూడా అందడం లేదు ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు నోచుకోవడం లేదు. గ్రామంలో 1,50,000 ,2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు తీసుకున్న రైతులకు మాఫీ వర్తించ లేదన్నారు. రెండు ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతు భరోసా ఖాతాలో జమ కావడం లేదన్నారు. రైతులు పండించిన పలు రకాల పంటలకు కొనుగోలు చేయకుండా ప్రభుత్వం కేవలం వరిని మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దీంతో ఇతర పంటలు ప్రైవేటు వ్యాపారస్తులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి చేస్తున్నారన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామాలలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు మంజూరు చేయడంలో సర్వేల పేరుతో కాలయాపన చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో అర్హులైన వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ నాయకులు వెంకటయ్య, రంగన్న పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ



నవతెలంగాణ వీపనగండ్ల

చిన్నంబాయి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు మండల కేంద్రంలోని మీసేవ పరుశరాముడు ప్యాడులు, పెన్నులు, పెన్సిల్ పరీక్షలకు సంబంధించిన కిట్లును అందజేశారు పంపిణీ చేశారు. కేజీబీవీ లోని పదవ తరగతి విద్యార్థులు 10/10, 9.9 మార్కులు ఎంత మంది విద్యార్థులు సాధిస్తే వారందరికీ 3వేల నగదు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో పరశురాముడు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగారి శ్రీనివాసులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్ ,శంకర్ ,శీను ,రమేష్ ,శ్రీమాన్, శివ ,శంకర్, పాఠశాల ఎస్ఓ సుజాత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలు ఉత్పత్తి చేస్తే కఠిన శిక్షలు

- వి రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్

నవ తెలంగాణ- పెబ్బేరు



నాసిరకం విత్తనాలు ఉత్పత్తి చేసిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయని జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. గురువారం పెబ్బేరు మండలంలోని జానంపల్లి గ్రామంలో ఉన్న రైతువేదికలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రైతులకు రైతు చట్టాలు రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. ప్రతి ఒక్క రైతు కూడా రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు అదేవిధంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందిం చడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలియజేశారు.అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎంఆర్పి ధర కంటే ఎక్కువ అమ్మిన నకిలీ ఉత్పత్తులను అందించిన కన్జ్యూమర్‌కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న అగ్రికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల సదు పాయాలను అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు పెబ్బేరు మండలం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు పొందడానికి అవసరమైన అర్హతలు పత్రాల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య అగ్రికల్చర్ డైరెక్టర్ శివ నాగిరెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ మున్న టి జి బి బ్యాంక్ మేనేజర్ రవీందర్ నాయక్ ఏ.ఈ.ఓలు జయశ్రీ ఆంజనేయులు ప్రశాంత్ పాల్గొన్నారు.

నీరా కేఫ్, దాని ఆస్తులను తెలంగాణ రాష్ట్ర కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు కి బదిలీ నిర్ణయంపై హర్షం

నవతెలంగాణ పెబ్బేరు

టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరా కేఫ్, దాని ఆస్తులను తెలంగాణ రాష్ట్ర కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు కి బదిలీ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల గౌడ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డా బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో దీనికి సంబంధించిన ఒప్పంద పత్రంపై పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సంతకాలు చేసిన బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ధన్యవాదములు తెలియచేస్తున్నామని గౌడజన గీత కార్మిక తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఎస్. రామన్ గౌడ్ వనపర్తి జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇప్పటి దాకా టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ ఇక నుండి కల్లు గీత ఆర్థిక సహకార సంస్థ ఆధ్వర్యంలో నడవనుంది.అయితే ఈ పర్యటక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న నిరా కేఫ్ గీత ఆర్థిక సంస్థ కార్పొరేషన్ కు బదిలీ చేయాలని పోరాటం చేసినా రాష్ట్రంలో ఉన్న అన్ని గౌడ కుల సంఘాల పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ నాయకులు ఎస్. జనార్దన్ గౌడ్ పబ్బ శేఖర్ గౌడ్ కే. బస్వరాజు గౌడ్. రంగస్వామి గౌడ్. కే. వెంకటయ్య గౌడ్ రాజు గౌడ్ పాల్గొన్నారు.

హోలీ పండుగను సహజమైన రంగులతో జరుపుకోవాలి : ఎస్పీ

నవతెలంగాణ వనపర్తి రూరల్

నేడు హోలీ పండుగను సహజమైన రంగులతో జరుపుకోవాలని, సాంప్రదాయ పద్ధ తులలో ప్రకృతిలో లభించే న్యాచురల్ కలర్స్ ను వాడాలని చర్మానికి, పర్యావ రణానికి హాని కలిగించేవి వాడొద్దని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలి పారు. యువత మద్యం సేవించి వాహ నా లను నడపడం, బహిరంగ ప్రదేశా లలో ఇష్టంలేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు కానీ నీళ్లను చల్లకూడదని, బైకులపై కార్లలో గుంపులు గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎదుటివారికి ఇబ్బందికి కలిగించ కుండా ఉండాలని మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని. ఉదయం ఆరు గంటల నుంచి 12 గంటల వరకు హోలీ జరుపు కోవాలన్నారు. ఈ హోలీ పండుగ మీ జీవితాలలో రంగులు నింపాలన్నారు. వనపర్తి జిల్లా ప్రజలకు, పోలీసు అధి కారులకు, సిబ్బందికి, శుభాకాంక్షలు తెలిపారు.

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.శివశంకర్ వరప్రసాద్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాల ని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శివ కుమార్ వరప్రసాద్ డిమాండ్ చేశారు. కోడే రు మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ విజయ్‌కుమార్‌కి డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు హామీ ఇచ్చి న ప్రకారం నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 14 నెలలు అవు తున్న నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే వార్షిక బడ్జెట్ లో యువజన రంగానికి, క్రీడా రంగానికి అధిక నిధులు కేటాయించాలి. ఎన్నిక లలో ఇచ్చిన యూత్ డెక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) కోడేరు మండల కమిటీ తరపున కోరారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువత ప్రతిఒక్కరికి రూ.4వేలు ఇవ్వాలి. రాష్ట్రంలో సుమారు 30లక్షల మంది నిరుద్యో గులున్నారు. వీరందరికీ నిరుద్యోగ భృతికై నిధులు కేటాయించి అమలు చేయా లి. జాబ్ క్యాలండర్ ఇయర్‌ను అమలు చేయాలి. క్రీడాకారులను ప్రోత్సహించ డానికై గ్రామ, మండల, నియోజ కవర్గ, జిల్లా కేంద్రాల్లో స్టేడియాలను ఏర్పాటు చేసి క్రీడాపరికారాలను ఇవ్వాలి. క్రీడారంగానికి 2000 కోట్ల నిధులు కేటా యించాలి. యూత్ రూరల్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల గ్రాంట్ కేటా యించి ఉపాధి అవకాశాలు కల్పించాలి. యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి. ప్రతి మండల కేంద్రాల్లో, గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కమిటీ నాయకులు ప్రేమ్ రాజు, శివయ్య, భూషణ్, ధర్మేందర్, బాలరాజు పాల్గొన్నారు.

పౌజియాకు ముఖ్యమంత్రి అభినంధనలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కోడేరు గ్రామ వాసి పౌజియా మ్యాథమెటిక్స్ జూనియర్ లెక్చరర్‌గా నియామక పత్రాలు అందుకున్నారు. ప్రజా ప్రభుత్వ కొలువుల పండుగ సంద ర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకు న్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పౌజియాను అభినందించారు. పౌజియా రహీం జూనియర్ లెక్చరర్‌గా నియామక పత్రాలు అందుకోవడంతో కోడేరు మండలం, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. బీసీ (బి) గ్రూపులో అత్యంత వెనుబడ్డ కులాల (ఎంబీసీ)కు చెందిన, సంచార కులమైన, దూదేకుల కులంలో, నిరుపేద కులంలో పుట్టి జూనియర్ లెక్చరర్ కావడం, గ్రామంలో ఉన్న బాలిక లకు, మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు.

ఘనంగా ప్రపంచ కిడ్నీ దినోత్సవం

నవతెలంగాణ- కల్వకుర్తి

పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని డయాలసిస్ సెంటర్‌లో ప్రపంచ కిడ్నీ దినోత్సవం డయాలసిస్ పేషెంట్స్ సమక్షంలో ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ శివ రాం నర్సింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రోగులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లా డుతూ డయాలసిస్ సెంటర్ సిబ్బందితో రోగులకు కిడ్నీలో పట్ల తీసుకో వాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ సమాజంలో చాలామంది మందు ధూమపానం వాటికి బానిసాయి శరీరంలో తగినంత నీటిశాతం చూసుకోకుండా డిహైడ్రేషన్ ఎక్కువ అవ్వడం వల్ల కిడ్నీలు చెడిపోవడం జరుగుతుంది. కావున వాటర్ బాగా తాగు కుంటూ డాక్టర్ సలహా లేకుండా కిడ్నీని నశింపజేసే మందులు తీసుకోకుం డా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- బహుజన ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలంలో బహుజన ఉపాధ్యాయ ఫెడరేషన్(బీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం పెనిమెళ్ళలో సంఘం సభ్యత్వ నమో దు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ బడుల బలోపేతానికి, వారికి నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు అందరూ మూలాలు మరిచిపోకుండా మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం బడ్జెట్‌లో విద్యా రంగానికి 20శాతం నిధులు కేటాయించి మౌళిక వసతులు కల్పించాలని, ఉద్యోగులకు భరోస, భద్రత లేని సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమ లు చేయాలని, పెండింగ్ డీఏలు ప్రకటించి, పీఆర్సీని అమలు చేయాలని, ఉద్యో గ క్యాలెండర్‌లో పేర్కొన్నట్లుగా డీఎస్సీ నిర్వహించి ప్రాథమిక పాఠశాలల్లో తరగ తికి ఒక ఉపాధ్యాయుడు, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ ఒక ఉపాధ్యాయుడిని నియ మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీటీఎఫ్ జిల్లా కోశాధికారి కరుణాకర్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భూ పతి కుమార్, కోశాధికారి ఓంకార్, కార్యనిర్వాహక కార్యదర్శి వసంత్ కుమార్, పెనిమిళ్ళ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ, ఉపాధ్యాయులు కుమార్, శివకుమార్, వెంకటయ్య, మహేశ్వరం, విజయ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభం

నవతెలంగాణ-తిమ్మాజిపేట



మండలంలోని ఏదిరేపల్లి గ్రామం లో నూతనంగా మంజూరు అయిన నిధులతో గురువారం వివిధ కాలనీలో సీసీ రోడ్ల పనులను కాంగ్రెస్ నాయకు లు శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 10 లక్షల నిధులు మంజూరు చేసిన నాగర్‌క ర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు శ్యాంసుందర్ రెడ్డి, నరసింహా రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

హోళీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- డీఎస్పీ శ్రీనివాసులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

హోళీ పండుగ నల్లమల్ల ప్రాంత ప్రజలు ప్రశాంతం గా జరుపుకోవాలని, రోడ్డుపై వెళుతున్న వారిపై రంగు లు చల్లితే చర్యలు తీసుకుంటామని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. ఇష్టంలేని వారిపై రంగులు చల్లవద్దు. యువత మోటార్ సైకిల్స్‌పై, గుంపులు గుంపులుగా విచ్చలవిడిగా తిరుగుతూ తిరుగుతూ ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. రంగుల పండు గ ఇతర మతస్తుల గౌరవానికి భంగం కలగకుండా జాగ్రత్తలు పాటించాల న్నారు. మధ్యాహ్నం తరువాత చెరువులలో కాలువలలో స్నానాలకు వెళ్ళినపుడు తగిన జాగ్రత్తగా పాటించాలని, ఈత రానివారు చెరువులలోకి వెళ్ళొద్దని డీఎస్పీ సూచించారు. ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని కుటుంబా లలో విషా దం చోటు చేసుకోకుండా చూసుకోవాలన్నారు.

- **రోడ్డు మీద వెళ్లేవారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు : ఎస్సై**

చారకొండ : హోళీ సందర్భంగా చారకొండలో పోలీసుల ఆంక్షలు విధిం చారు. 14న ఉదయం 6 నుంచి 15వ తేదీ ఉదయం 6గంటల వరకు ఆంక్షలు పెట్టారు. రోడ్డు మీద వెళ్లేవారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు తీసుకుంటా మని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. రోడ్లపై గుంపులుగా ర్యాలీలు నిర్వ హించొద్దని తెలిపారు. ఈ నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై శంషుద్దీన్ హెచ్చరించారు.

రైతు బీమా పథకం సద్వినియోగం చేసుకోండి

- మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండలంలోని రైతులందరూ రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి తెలిపారు. ఈ బీమా కింద దరఖాస్తు చేసుకు న్న రైతులు వారు ప్రమాదవశాత్తు చనిపోతే దీనికి సంబంధిం చి నేరుగా నామిని ఖాతాలో రూ.5 లక్షలు జమ చేయడం జరుగుతుంది. దీనికోసం నామిని ఎలాంటి రుసుము ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదు. రైతు సోదరులు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు ఆధార్ కార్డులో పింఛన్ కొరకు ఏజ్ ఎక్కువగా వేసి సవరణ చేయకూడదు. ఇలా చేసినచో ప్రమాదశాతం వారికి ఏమన్నా అయితే ఆధార్ పోర్టల్ ఏజ్ ఎక్కువగా కనిపించడం ఉదాహరణకు 60-70 వయసు కనిపించినచో రైతు బీమా పథకానికి అనర్హుగా చేయడం జరుగుతుంది. కావున మండలంలో రైతులందరూ ఆధార్ కార్డు ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.దేశ నాయక్
- ఆర్డీవో కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదల ధర్నా

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అచ్చంపేట పట్టణంలోని వివిధ కాలనీలో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భం





సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యా నాయక్ గా మాట్లాడారు. భూమిలేని నిరుపేదలకు ఉపాధి జాబ్ కార్డుతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంద్రనగర్, మహేంద్రానగర్, రాజీవ్‌నగర్ కాలనీలో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నా యి. కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మాణం చేయాలన్నారు. గతంలో ప్రభుత్వం ఇంటి స్థలాలకు పట్టాలు పంపిణీ చేశారు. అధికారులు వాటిపై విచారణ చేసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏళ్ల గడుస్తున్నప్పటికీ పేదలు నేటికి గుడిసెలలో నివాసం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు పేరుతో 150 పథకా లు పైగా హామీ ఇచ్చింది. వాటిని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేదలకు ఆత్మీయ భరోసా పథకం కింద రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా లక్ష్మీ పథకం కింద ప్రతినెల మహిళకు రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది వాటికి వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. పేదలను విస్మరిస్తున్న ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఒక్కొక్క ఎమ్మెల్యే జీతం నెలకు రూ.4, 5లక్షలు తీసుకుంటు న్నారు. ఒక్క నెల జీతం వదులుకుంటే ఒక పేదోనికి ఇల్లు నిర్మాణం పూర్తవుతుందన్నారు. పది రోజులలో కాలనీలలో అధికారులు పర్యటించకపోతే పేదలందర్నీ చైతన్యం చేసి కార్యాలయం ఆవరణంలోని వంటావార్పు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ కు ఇచ్చారు. కాలనీలకు వచ్చి సమస్యలు తెలుసుకుంటామ ని పేద ప్రజలకు ఆర్డీఓ మాధవి హామీ ఇచ్చారు. కార్యక్ర



మంలో సీపీఐ(ఎం) నాయకులు రాములు, శంకర్ నాయక్, నిర్మల, సయ్యద్, సైదులు, శివ కుమార్, రాజీవ్‌నగర్, మహేంద్రనగర్, ఇంద్రానగర్ పేదలు పాల్గొన్నారు.

తెలకపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని, నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం మండల నాయకులు చిటికెల రామకృష్ణ అన్నారు. గురువా రం సీపీఐ(ఎం) సర్వేలో భాగంగా మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో పర్యటించి గ్రామంలోని ప్రజా సమస్యల పై అనేక విషయాలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నందిపేట భాస్కర్, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కొంగరి కాషన్న, బాలస్వామి, కుర్మయ్య ప్రసాద్, కురుమయ్య, పర్వతాలు పాల్గొన్నారు.

ఏఐ బోధనా తరగతులను ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చంద్రకల్ ప్రాథమిక పాఠ శాలలో ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) బోధన ఏర్పాట్లను నాగర్‌కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ గురువారం చంద్రకల్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటును పరిశీలించారు. పాఠశాలలో ఏఐ బోధనకు సిద్ధం చేసిన కంప్యూటర్లను విద్యార్థులతో గణిత, తెలుగు పాఠాలను కంప్యూటర్ ద్వారా బోధన పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా 13 ప్రాథమిక పాఠశాలలో ఈనెల 15వ తేదీ నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) బోధన తరగతులతో విద్యనందించేకు చంద్రకల్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ తరగతులను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. అందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పక్కగా నిర్వ హించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని డీఈఓ ఆదేశించారు. కంప్యూటర్లు, అందుకు కావాల్సిన ఎల క్ట్రానిక్ పరికరాలతో పాటు పూర్తిస్థాయిలో ఇంటర్నెట్ సౌకర్యం తదితర ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని డీఈఓ ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియ ల్ ఇంటెలిజెన్స్ కృత్రిమమేధ వినియోగంపై విద్యా ర్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ ఏఐ బోధన తరగతులతో మూడు, నాలుగు, ఐదు తరగ తుల విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు



చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పెద్దకొత్తపల్లి మండలంలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా చంద్రకల్, గంద్రావుపల్లి, ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని, ఈనెల 15వ తేదీ నుంచి ఏఐ తరగతులు మంత్రి చేతుల మీదుగా ప్రారంభమైన ట్లు ఆయన తెలిపారు. డీఈఓ వెంట జిల్లా అకాడమి క్ మానిటరింగ్ అధికారి షర్పుద్దీన్, మండల విద్యాధి కారి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో కేసు ఉండగా అక్రమ రిజిస్టర్ చేయడం చట్ట విరుద్ధం

- మండల బీఆర్ఎస్ నాయకుల
- పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అక్రమ రిజిస్టర్‌లను ఆపాలి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని యాపట్ల గ్రామానికి చెంది న తిప్పరాజు బక్కన్న అనే వ్యక్తి దగ్గర శంకరయ్య తండ్రి కోదండం ఇంటి నెంబర్ 2-100గల ఇల్లును కొన్నాడు. కానీ గ్రామపంచాయతీ ఎక్కువ స్థలాన్ని గతంలో మాకు రిజిస్ట్రేషన్ అయినా మా ఇంటికి సంబంధించిన స్థలాన్ని కూడా శంకరయ్య గండేటి పరమేశుకు ఆయన అమ్ముకున్నాడు.ఇట్టి విషయాన్ని తిప్పరాజు బక్కన కుమారుడైన తిప్పరాజు, మల్లేష్ దీనికి సంబంధించిన విషయాన్ని రాతపూర్వకంగా కొల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి రిజిస్టర్ అడగవా అతడు డాక్యుమెంట్ నెంబర్ పీ44/2024, జూన్ 07, 2024 రోజున పెండింగ్‌లో పెట్టడం జరి



గింది. కానీ పెండింగును తిరస్కరించి రిజిస్టర్ చేయ డం వల్ల మల్లేష్ అనే నేను కొల్లాపూర్ సివిల్ కోర్టులో కేసు వేయడం జరిగింది. కానీ ఇటీవల ఫిబ్రవరి 10, 2025 రోజు డాక్యుమెంట్ నెంబర్ 334/2025 ప్రకారం ఇప్పుడు ఉన్న సబ్ రిజిస్టర్ కోర్టు పరిధిలో ఉన్న దాని లెక్కచేయకుండా వారికి రిజిస్ట్రేషన్ చేయ డం జరిగిందని ఆయన అన్నారు.అదేవిధంగా ఇంటి నెంబర్ 2-100ను మార్చి తప్పుగా 2-109 సృష్టిం చి గ్రామపంచాయతీ కార్యదర్శి 80 గజాల స్థలానికి ధ్రువీకరణ పత్రం ఇస్తే రిజిస్టర్ ఆఫీసర్లు డబ్బులకు ఆశపడి గండేటి పరమేష్ పేరుమీద 132.22 చదర పు గజాలపాటుగా తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని మండల బీఆర్ఎస్ మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి.నాగరాజుకు, చిన్న కార్పాముల గ్రామ పార్టీ అధ్యక్షుడు విష్ణు యాదవ్‌కు పుట్ట బాల పీరుకు బాధితుడు తిప్పరాజు, మల్లేష్ ఒరిజినల్ డాక్యుమెంట్లను చూపించగా వారు కూడా ఉమ్మడి జిల్లా రిజిస్టర్ ఆఫీసులో, హైదరాబాద్ రిజిస్టర్ ఆఫీస్ లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలను పెట్టి బ్యాంకు రుణాలు పొంద డానికి ప్రయత్నిస్తున్నారని, వెంటనే కోర్టులో ఉన్న కేసు తీర్పు వచ్చేవరకు ఎలాంటి క్రయవిక్రయాలు జర గకుండా ఆపాలని, అలాగే బ్యాంకు రుణాలు కూడా ఇవ్వకుండా ఆపాలని డిమాండ్ చేశారు. తిప్పరాజు, మల్లేష్ న్యాయం జరగకుంటే బీఆర్ఎస్ తరపున న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండలంలోని ప్రాథమికో ఉన్నత పాఠశాల కారకొండలో స్వయం పరిపాలన దినోత్స వం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యా యులై బోధించారు. కలెక్టర్‌గా కుమార్, డీఈఓగా తులసి, ఎంఈఓగా నందిని, ప్రధానోపాధ్యాయునిగా మధు, విద్యార్థులు వ్యవహరించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి రఘునందన్, పాలెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ మొహిను ద్దీన్, సీఆర్పీ మల్లేష్, కంప్యూటర్ ఆపరేటర్ మిద్దె బాలయ్య, పానుగంటి ప్రభాకర్ వచ్చి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ మాధవి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ తిరు పతి రెడ్డి, ఎంపీటీసీ మిద్ది మల్లేష్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ చిన్న బాలయ్య, మాజీ వార్డ్ మెంబర్ మిద్దె సాయిలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


చారకొండ : మండల పరిధిలోని తిమ్మాయి పల్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానో పాధ్యాయురాలు రజని ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయురాలుగా పాఠాలు చెప్పి వారి యొక్క ప్రతిభను కనబరిచారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించా రు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సంజన, ఎం ఈఓగా ప్రణతి, డీఈవోగా నిఖిత మిగతా విద్యార్థు లు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రధానోపా ధ్యాయుడు రజని మాట్లాడుతూ ఉపాధ్యాయులైన విద్యార్థులందరూ చాలా చక్కగా, తెలివిగా పాఠాలు బోధించారు. వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని కొనియాడారు. ఉపాధ్యాయులైన విద్యార్థులందరికీ బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, నాయకులున్నారు.

ఆస్తిపన్ను వసూళ్లలో అచ్చంపేట మున్సిపాలిటీ వెనుకంజ

- ఆస్తి పన్ను వసూలు గురించి పట్టించుకోని మునిసిపల్ చైర్మన్..?
- మార్చి చివరి నాటికి 100 శాతం వసూలు చేస్తాం : మున్సిపల్ కమిషనర్
- సంబంధించిన సిబ్బందికి నోటీసులు..?

నవతెలంగాణ-అచ్చంపేట

సాధారణంగా అన్ని మున్సిపాలిటీలలో ప్రతి ఏడాది ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు ఎంచుకున్న లక్ష్యం ప్రకారంగా ఆస్తిపన్ను వసూలు చేయాలి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను వసూలు చేయడంలో వెనుకంజలో పడిం ది. మరో 16 రోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగి యనుంది. 100శాతం వసూలు చేయడంలో అధికా రుల నిర్లక్ష్యం చేస్తున్న ఉద్దేశంతో ఉన్నతస్థాయి అధి కారులు సిబ్బందికి నోటీసులు వచ్చినట్లు సమాచా రం. అచ్చంపేట మున్సిపాలిటీలో 6,677 నివాసగ హాలున్నాయి. 2024-25 సంవత్సరానికి ఆస్తిపన్ను రూ.3 కోట్ల 44 లక్షల 35వేలు లక్ష్యంగా ఎంచుకు న్నారు. మార్చి 14 నాటికి ఒక కోటి 90 లక్షల 36 వేలు ఆస్తి పన్ను వసూలు చేశారు. ఇంకా ఒక కోటి



52 లక్షల 99వేలు వసూలు చేయవలసి ఉంది. ఆర్థి క సంవత్సరం మార్చి 31 నాటికి ఇది సాధ్యమేనా అని పట్టణంలో చర్చ జరుగుతుంది. గత ఆర్థిక సం వత్సరంలో ఈ సమయానికి ఆస్తి పన్ను 75శాతం వసూలు చేశారు. ఇప్పుడు ఎందుకు ఇలా జరుగు తుందనే చర్చ జరుగుతుంది. ఆస్తి పన్ను వసూళ్ల పై మునిసిపల్ చైర్మన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం లేదని, హైదరాబాదులో నివాస ఉంటూ ఎమ్మెల్యే వచ్చినప్పుడే వచ్చిపోతూ రాకపోక లతో కాలక్షేపం చేస్తున్నారని, పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. ఆస్తి పన్ను పట్టణ అభివద్ధికి ఎంతో ముఖ్యం.ఇలాంటి అంశంపైన చైర్మన్ ఈరోజు సమావేశం నిర్వహించిన దాఖలు లేవని తెలుస్తుంది. ఆస్తిపరులు వసూళ్లపై కాలనీలలో అవగాహన కల్పిం చాలి కానీ ఆ దిశగా మునిసిపాలిటీ అధికారులు పనిచేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి ఈ ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న లక్ష్యాన్ని 100శాతం పూర్తిచేసి పట్టణ అభివద్ధికి కృషి చేయా ల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

ఆర్థిక సంవత్సరం చివరి నాటికి వందశాతం పూర్తి వసూలు చేస్తాం..



2024 -2025 ఆర్థిక సంవత్సరంలో అచ్చంపేట మున్సిపాలిటీ ఆస్తి పన్ను వసూలు టార్గెట్ రూ.3 కోట్ల 43 లక్షల 35వేలు. ఇప్పటివరకు ఒక కోటి 90 లక్షల 36 వేలు వసూలు చేశాం.

బకాయిలు ఉన్న కోటి 52 లక్షల 99 వేలు ఆర్థిక సంవత్సరం చివరి రోజు వరకు 100శాతం ఆస్తి పన్ను వసూలు చేస్తాం.

- యాదయ్య, మున్సిపల్ కమిషనర్ అచ్చంపేట.

డ్రైనేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ- కల్వకుర్తి

మండలం జిల్లెల్ల గ్రామంలో మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు సహకారంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎస్సీ సబ్ ప్లాన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.10లక్షల నిధులు మంజూరు చేశారు. డ్రైనేజ్ పనులను ఎంపీడీ వో వెంకట్ రాములు గురువారం భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభిం చారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి తిరుపతి గౌడ్, దేవాలయ చైర్మన్ రవిగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎముక రవి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుమ్మకొండ మహేందర్, నాయకులు పెరుమాళ్ళ శ్రీశైలం, ఎదురు శెట్టి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సవం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



బిజినపల్లి మండల కేంద్రంలో ఐఎన్‌టీ యూసీ టీఎస్ అండ్ ఏపీ రాష్ట్రాల కార్య దర్శి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో, ఉపాధి హామీ కూలీల తో, తాపీ మహిళా కార్మికులతో, మహిళలకు మద్దతుగా సంఘీభావం తెలుపు తూ, ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో శరవేగంగా దూసుకుపోతున్న మహిళ లే, సమాజానికి దిక్సూచిలుగా, అన్ని రంగాల్లో, ముందున్న మహిళ సోదరీమ ణులందరికీ, మహిళలకు అంతర్జా తీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలు పుతూ ఇంకా రాబోయే రోజుల్లో, మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో, మనోధర్యంతో, ముందుండి తన పాత్ర పోషించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, శుభాభివందనాలు తెలిపారు.కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, లక్ష్మణ్ నాయక్, ఐఎన్‌టీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు ఎన్.శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణం.. కమనీయం..

- భక్తులకు ప్రత్యేక ఉచిత బస్సు సౌకర్యం

నవతెలంగాణ-ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం మామిళ్ళ పల్లి గ్రామంలో చోళులనాటి కాలంలో పురాతన ఆలయంలో కొలువుదీరిన లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగం గా గురువారం లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా వేద పండితులు వరదరాజులు, సభ్యుల మంత్రోచ్చారణతో కన్నుల పండుగగా నిర్వహించారు. అంతకుముందు ఆలయ చైర్మన్ వేముల నరసింహారావు నివేదిత దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాల ను సమర్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవా నికి కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గాల నుంచి ఆయా మండ లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని విజయ వంతం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ నర్సింహులు, పాలకవర్గ సభ్యులు చలమల గణేష్ గౌడ్, ఎలుక స్వరూప, తన్నోజు ప్రదీప్ ప్రసాద్, బుధగం శ్రీనివాస్ గౌడ్, చవ్వ కృష్ణయ్య, కళ్యాణ మహోత్సవానికి సహకరించిన గ్రామ పెద్దలు మోహన్ గౌడ్, బలరావ్, సుదర్శన్, పానం సైదులు, వెంకటేష్, తిప్పర్తి అరుణ, నరసింహారెడ్డి, మండల నాయకులు అనంతరెడ్డి, అనంత ప్రతాప్ రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హోళీ సంబురాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండలంలోని ఖానాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశా లలో గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగులు - చల్లుకొని ఉత్సాహం గా హోళీ సంబురాలు చేసుకున్నారు. హోళీ పండుగను చెడుపై మంచి విజ యం సాధించినందుకు ఒక్కొరిక్కరు రంగులు రుద్దుకొని సంతోషం వ్యక్తం చేస్తా రని ప్రధానోపాధ్యాయుడు దెండి రాజిరెడ్డి విద్యార్థులు వివరించారు. హోళీకి ముందు రోజు రాత్రి హోళీకా భోగి మంటలు వేసి మానవుడిలోని చెడు నాశనం కావాలని ప్రార్థిసారన్నారు. మరుసటి రోజు రంగవాలి హోళీ చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యినీలు సునీత ప్రతాప్, వెంకటనరసమ్మ, కిరణ్మయి, అరుణక మారి, శాంతమ్మ , స్నేహలత, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కోడేరు మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు కోడేరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మిద్దె కృష్ణయ్య ఆధ్వర్యంలో రిలే దీక్షలు, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులకు బీఎస్‌జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆది సోమనాథ్ వారికి మెడలో కండువాలు వేసి రీలే దీక్షలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను నిలిపివేయాలని, వర్గీకరణను మూడు గ్రూపు లుగా కాకుండా నాలుగు గ్రూపు(ఏబీసీడీ)లుగా విభజించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వర్గీకరణ పూర్తి స్థాయిలో అమలు అయ్యే వరకు ఈ కార్యక్రమాలను విడతల వారిగా కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదిగ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంప్రదాయ పద్ధతుల్లో ..
హోలీ పండుగను జరుపుకోవాలి : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

సంప్రదాయ పద్దతుల్లో హోలీ పండుగను జరుపుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. జిల్లా లోని సర్కిల్ ఇన్స్పెక్టర్లతో ఎస్పీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బంది కి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయా లని పోలీసు అధికారులకు సూచించారు. హోలీ పండుగ, రంజాన్ మాసం ఉన్నం దున మత పెద్దలతో మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడా లన్నారు. ప్రజలంతా శాంతియుతంగా, మత సామ రస్యంగా తమ పండుగలు జరుపు కునేల చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చట్ట రిత్య నేరమని, జిల్లా ప్రజలు సహజ సిద్ధమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్ళ చల్ల కూడదు, బైకుల పై, కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యువత పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని, అక్కడ అవసరమైతే బందోబస్తు ఏర్పాటు చేయా లని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటివి యువత మానుకోవాలని సూచించారు. ప్రధాన చౌరస్తా ల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యమైన ప్రదేశాలలో ప్రాంతాలలో, ప్రధాన చౌరస్తాలలో పోలీస్ పికేట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలి పారు.రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమా దాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి ఆయా చోట సైన్ బోర్డులు ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్స్, బొల్లడ్స్, బారికేట్స్ ఏర్పాటుచేసి రోడ్డు ప్రమాదాలు నివారించాలని సూచించారు. ప్రజలకు రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే పరిణా మాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణపై జిల్లా పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిధిలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వ హించే వారిపై కఠినంగా వ్యవహ రించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి,సైదులు, ఎస్బీఎస్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మత్స్యసహకార..
సంఘం కార్యవర్గ సమావేశం

నవ తెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలోని మత్స్య శాఖ కార్యాలయంలో గురువారం జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఆలుగడ్డ కాంత్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ సహకార సం ఘం అధ్యక్షులు ఏ.కాంత్‌కుమార్ మాట్లాడుతూ త్వరలో మత్స్యశాఖ కు సంబంధించి పలు అంశాలపై సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఉపాధ్యక్షులు డైరెక్టర్లు తదితరులు హాజరుకావాలని కోరారు. జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాలలో ఉన్న సభ్యులకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ఫారం అనే మెంబర్షిప్‌ను ఇప్పించాలని, జిల్లాలో మరిన్ని మహిళా సొసైటీలను ఏర్పాటు చేసే విధంగా అవగాహన తీసుకు రావాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరసింహనాయుడు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ ఏ రహ్మాన్, డైరెక్టర్స్ పెద్ద విజయ్ కుమార్, హనుమంతు ఆంజనేయులు, వెంకటేష్, శ్రీనివాస్, సరోజ, ఆనంద్, ఉషనప్ప, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ..
పండుగలను జరుపుకోవాలి : సీఐ






నవతెలంగాణ - మక్తల్

హోలీ పండుగ, రంజాన్ మాసం ఉన్నందున మక్తల్ పట్టణం లోని ప్రజలు పండుగలను ప్రశాంత వాతా వరణంలో మతసా మరస్యంగా జరుపుకోవాలని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. గురువారం మజీద్ ఇమామ్లతో మక్తల్ సీఐ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పండుగల సమయంలో సంయమానం పాటించాలని, తమ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రార్థనలు జరిగే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని మక్తల్‌లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ తెలిపారు.

నవతెలంగాణ - నారాయణపేట

హోలీ పండుగ, రంజాన్ మాసం కావడంతో నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో మత సామరస్యంగా జరుపుకోవాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మజీద్ ఇమామ్లతో ఎస్ఐ వెంకటేశ్వర్లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పండుగల సమయంలో అందరూ సంయయమానం పాటించాలని, తమతమ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రార్థనలు జరిగే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, జిల్లా కేంద్రంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలంలోని ఉప్పర్ పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవంను జరుపుకున్నారు. కలెక్టర్‌గా అఖిల, డీఈవోగా నవీన్ ,ఎంఈఓగా అజీమ్ ప్రధానోపాధ్యాయులుగా టీ. నవీన్, ఉపాధ్యాయులుగా అవంతిక, హారిక, జ్యోతి, కే.అవంతిక, సన, రామ్ చరణ్, అక్షయ్ కుమార్ వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కగా పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైరన్ శివమ్మ ,ప్రధానోపా ధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయులు రాకేష్ కుమార్, జగదీష్ , పావని తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

మహబూబ్‌నగర్ డెస్క్ : మాగనూరు మండలం అడవి సత్యారం గ్రామం పరిధిలోని ఆమ్లెట్ విలేజ్ అయినా పెగడబండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మంజూరైన ఇండ్లకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ తన యుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివరాంరెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.కార్యక్రమంలో హౌసింగ్ డీఈ హరికృష్ణ, ఎంపీడీవో రహమతుల్లా, పంచాయతీ సెక్రెటరీ ఏడుకొండలు ,గ్రామ పెద్దలు, సింగల్ విండో డైరెక్టర్ నర్సిరెడ్డి, రాంరెడ్డి, వెంకటరెడ్డి, పాపిరెడ్డి, సురేష్, నర్సింలు, గోవిందురెడ్డి, లింగప్ప, రమేష్ కృష్ణ, రాము, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వరిపైర్లను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ - ధన్వాడ

మండలంలోని మంది పల్లి గ్రామానికి చెందిన రైతు నర్సింహులు సాగు చేసిన వరిపైరును కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. రైతు తన నాలుగు ఎకరాలలో వరి పంట వేయగా ఎకరా వరకు సాగు నీరు లేక ఎండిపోయే దశకు చేరుకుంది. గతేడాది వరి సాగుకు ఎలాంటి సమస్య రాలేదని, ఈ వేసవికాలం భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు వట్టి పోతున్నాయని, వరి పంట ఎండి పోతుందని రైతు నరసింహులు కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో ఇలాంటి పరిస్థితి ఎక్కడెక్కడ ఉందో క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్.ఈ. శ్రీధర్, మండల వ్యవసాయ శాఖ అధికారి, ఏఈఓ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

రానున్న రోజులలో వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వాతావరణం మార్పులు వేసవికాలం ఎండ తీవ్రత వడదెబ్బ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండా కాలంలో ప్రతి ఒక్కరూ ప్రయాణాలలో తాగునీరు వెంట తీసుకొని వెళ్లాలని అన్నారు. ఎండ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని ఐఎండీ సూచనలు పాటించాలన్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు, గర్భిణీలు ఎండ పట్ల తగు జాగ్రత్త వహించాలన్నారు. ఓరల్ రీ హైడ్రేషన్ సొల్యూషన్ ఉపయోగించాలని నిమ్మరసం మజ్జిగ , పండ్ల రసాలు వంటివి ఇంట్లో తయారు చేసిన పానీయాలు కొద్దిగా ఉప్పు కలిపి తాగాలన్నారు. పుచ్చకాయ, కర్బూజా, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ, పాలకూర లేదా ఇతర స్థానికంగా లభించే పండ్లు కూరగాయలు వంటి అధిక నీటి పరిమాణం గల సీజనల్ పండ్లు కూరగాయలు తినాలన్నారు. సన్నని వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించాలని తలను కప్పుకోవాలని, సూర్య రష్మి తగలకుండా గొడుగు టోపీ టవల్ వాడాలన్నారు. అనారోగ్యంగా భావిస్తే విపరీతమైన వేడి సమయంలో చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవ పదార్థాలు తాగాలని తెలిపారు. వడదెబ్బ అనేది మెడికల్ ఎమర్జెన్సీ కావున అయోమయం గందరగోళం ఆందోళన చిరాకు మూర్ఛ లేదా కోమ వంటివి పెద్దలలో కలుగుతాయని, శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల వరకు ఉండి తలనొప్పి ఆందోళన, వికారం, వాంతులు, హృదయ స్పందన పెరగడం వంటివి కలుగుతాయన్నారు. కూలీలు పని ప్రదేశంలో చల్లని త్రాగు నీటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్మికులు నేరుగా సూర్య రష్మి కి గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్మికులకు కూలీలకు షెడ్డు ఏరియాలో ఏర్పాటు చేయాలన్నారు. మీ ఇంటిని చల్లగా ఉంచండి, షెటర్లు లేదా చలువ పందిళ్లను ఉపయోగించండి. రాత్రివేళ కిటికీలను తెరవాలి. పగటిపూట దిగువ అంతస్తుల లో ఉండడానికి ప్రయత్నించాలని, శరీరాన్ని చల్ల బరచటానికి ఫ్యాన్, తడి బట్టలను ఉపయోగించాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుంచి 3గంటల వరకు ఎండలో బయటకు రాకూడదనీ ఇలాంటి జాగ్రత్తలు వేసవిలో తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, డీ.ఎం. హచ్. ఓ. కే.సౌభాగ్య లక్ష్మి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మార్చి 19 లోపు రాజకీయ పార్టీల..

• రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

నవ తెలంగాణ - నారాయణపేట



మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమా వేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలం పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్‌డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతి నిధు లతో సమావేశాలు నిర్వ హించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకో వా లని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్‌లో తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మిని ట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమి షన్‌కు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ నియో జకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరిం చాలని అన్నారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

• ఏఐయూకేఎస్ జిల్లా కార్యదర్శి బీ. యాదగిరి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఎకేఎంఎస్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీ.యాదగిరి, భగవంతు, ప్రశాంత్, వెంకట్ రాములు, హాజీ మలాన్ , గోపాల్ తదితరులను అకారణంగా అరెస్టు చేయడాన్ని ప్రజలు ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బీ యాదగిరి, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్)జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దేశ రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ, నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును రద్దు చేయాలని దేశవ్యాప్తంగా మార్చ్ 5 వ తేదీ నుంచి13 వ తేదీ వరకు రైతులతో పక్కా మోర్చా (ధర్నాలు) నిరసనలు శాంతియుతంగా జరపాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర రాజధాని ఇందిరా పార్కులో పక్కా మోర్చాకు పిలుపునివ్వడం జరిగింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని నిరాకరించడం శోచనీయం అని పేర్కొన్నారు. దేశ ప్రధాని రైతులను దోచి కార్పొరేట్ల కడుపు నింపే విధంగా వ్యవహరిస్తున్న విధానాలకు నిరసనగా రైతాంగం శాంతియుతంగా వారి సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వాలకు, సమాజానికి తెలియజేయడం కోసం గొంతెత్తితే వారి బండారం బయటపడుతుందని అనుమతి నిరాకరించడం సరేంది కాదని అన్నారు. పై సమస్యల సాధనకై ఇచ్చిన నిరసన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో సంయుక్తా కిసాన్ మోర్చా (ఎస్కెఎం) తన కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవడం జరిగిందని, ఇట్టి విషయాన్ని పోలీసు శాఖ గమనించకుండా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్), అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) రాష్ట్ర,జిల్లా, మండల నాయకులను అరెస్టు చేయడం తగదని నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మండల పరిధిలోని నాయకులను అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు.

పోలీస్ చట్టాలపై అవగాహన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ టీ. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. గురువారం గద్వాల్ మండలం గోనుపాడు గ్రామంలో ఏ . ఎస్సై వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కళబృందం సభ్యులు డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయం లో పోలీస్ సహాయం పొందాలని భావించినప్పుడు డయల్ -100కు ఫోన్ చేయాలని దగ్గరలో ఉన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది నిమిషాల వ్యవధిలో వచ్చి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా అత్యవసర సమయంలో పోలీస్ డయల్ -100 ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఆ గ్రామం లో ఇప్పటి వరకు పోలీస్‌స్టేషన్ కు ఎన్ని డయల్ -100 కాల్స్ వచ్చాయి, వాటినీ ఉపయోగించడం ద్వారా పోలీస్ సహాయం ఎలా పొందారో వివరించారు. వాహన దారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని , జాతీయ రహదారికి అప్రోచ్ గా ఉన్న గ్రామాలలో స్పీడ్ బ్రేకర్స్, లైటింగ్, సైన్ బోర్డ్స్ ఎర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు దగ్గరలో ఉన్న వారు అందించాల్సిన ఫస్ట్ రిస్పాన్స్ చికిత్స గురించి, గ్రామాలలో ఏర్పాటు చేసుకోవాల్సిన విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీల గురించి అవగాహన కల్పించారు. విత్ ఔట్ హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ నంబరు ప్లేట్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. నేర చేదనకు, నేర నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడే సీసీ కెమెరాలను గ్రామంలో ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్తులు ముందుకు రావాలన్నారు. మైనర్ బాలికలను వేధిస్తే నిందితుల పై పోక్సో కేసులు నమోదు చేయడం జరుగుతుందని, నేరం రుజువు అయితే నిందితులకు పడే శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమచారం అందించి NCRP (National Cyber crime Reporting portal) లో ఫిర్యాదు చేయాలని, సోషల్ మీడియా (ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం) ద్వారా అడ్వటేజ్మెంట్ , ఇన్వెస్మెంట్ స్కీమ్స్ చూసి సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు అని అన్నారు. రుణ మాఫీ పేరుతో సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్‌లకు స్పందించవద్దు అన్నారు. దేశ భవిష్యత్తు ను నిర్ణయించే యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు వాడుతున్న, సరపరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీస్ వారికి సమచారం అందించాలని అన్నారు. వాటిని వాడటం ద్వారా జరిగే దుష్పలితాల గురించి కళ కారులు పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు రాధమ్మ, రామాంజనేయులు, కృష్ణ, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి



ఊట్కూర్ : మండలంలోని పెద్దపొర్ల గ్రామ పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన అవుట్కూర్‌లోని మండల పరిషత్ కార్యాల యం లో ఎంపీడీవో ధనుంజయగౌడ్‌కు నాయకులు గ్రామస్తులు వినతి పత్రం అంద జేశారు. అనంతరం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ గ్రామ కార్యదర్శి చిన్న బాలు, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం కనక రా యుడు, రైతు సంఘం మండల కార్యదర్శి అంజప్ప మాటాడారు. ఉన్నతా ధికారులు స్పందించి పెద్దపొర్ల గ్రామానికి వెంటనే రెగ్యులర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కురుమూర్తి , శివ , సందప్ప, చిన్న కాశప్ప పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలకేంద్రంలోని సీపీఎస్ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా అఖిల్ , జిల్లా కలెక్టర్‌గా ప్రణీత, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఐశ్వర్య, మండల విద్యాశాఖ అధికారిగా కార్తీక్‌లు వ్యవహరించారు. 17 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని ఒక్కరోజు పోషించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో తాము కూడా మంచిగా చదివి ఉపాధ్యాయ వృత్తిని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురునాథ్, ఉపాధ్యాయులు భాస్కర్ ,గోపాల్ ,శిరీష, వసుంధర, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం పనులు చేయండి

• ఏ పీ ఓ సత్య ప్రకాష్



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వ నిబంధన ప్రకారం కూలీలు ఉపాధి పనులు చేస్తే గిట్టుబాటు కూలి లభిస్తుందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో సత్య ప్రకాష్ అన్నారు. గురువారం మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. కొలతల ప్రకారం ఉపాధి కూలీలు పనిచేస్తే నిత్యం ప్రతి కూలీకి కనీసం రూ. 300 దాకా కూలీ డబ్బులు వస్తాయని కూలీలకు సూచించారు. పలు అంశాలపై కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సీనియర్ మేట్ రామాంజనేయులు , కూలీలు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ

నవతెలంగాణ - మఖ్తల్



మఖ్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం గడ్డంపల్లి గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 65 మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి గడ్డంపల్లి గ్రామానికి చేరుకున్న వారికి గురువారం ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డంపల్లి హనుమంతు మాజీ ఎంపీపీ బీ .గణేష్ కుమార్ , మం డల అధ్యక్షుడు గడ్డం రమేష్ ,అనుగొండ మాజీ సర్పంచ్ సౌరప్ప, రామాం జనేయులు, ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , రాయుడు, రామ్‌రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ గడ్డంపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లో ఆర్టిఫిషియల్ బోధన

• రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన ప్రారంభించడం జరుగుతోందని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యెగితారాణా అన్నారు. గురువారం ఆమె విద్యా శాఖ కమిషనర్ నర్సింహారెడ్డితో కలిసి హైద్రాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రోగ్రాం, క్వాలిటీ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా యెగితా రాణా మాట్లాడుతూ ఎస్‌సీఈఆర్‌టీ తెలంగాణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మౌళిక భాషాగణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్‌లో కృత్రిమ మేథను ఉపయోగించి బోధన ను మెరుగుపరచడానికి ఏఎక్స్ఎల్, ఈకేఎస్‌టీఈపీ ఫౌండేషన్ సహకారంతో మొదటి దశలో పైలెట్ ప్రాజెక్టుగా 6 జిల్లాల్లో ప్రారంభించిందని అన్నారు. ఆయా జిల్లాలలో మెరుగైన ఫలితాలు ఉన్నందున రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలలో కూడా ఈ నెల 15 న ప్రారంభించాలని సంకల్పించామని, ప్రతి జిల్లా నుంచి ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యాశాఖాధికారి, ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఒక ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయుడు ఇలా ప్రతి జిల్లా నుంచి నలుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇప్పించామని తెలిపారు. ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నా, ప్రాథమిక స్థాయిలో భాషలో అభ్యసనా సామర్థ్యాలు, అలాగే గణితంలో చతుర్విధ ప్రక్రియల్లో వెనకబాటులోనే ఉంటున్నారని. ఈ విషయాన్ని వివిధ విద్యా పరిశోధన, సర్వే సంస్థలు కూడా వెల్లడి చేస్తున్నాయన్నారు. ఈ క్రమంలో కృత్రిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం కోసం కృషి జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బీ.ఎం. సంతోష్, సంబంధిత సహాయ అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | మార్చి 14, 2025 | www.navatelangana.com

గ్రామీణ నియోజకవర్గాలలో ఏటీసీలు

• రాష్ట్ర ఉపాధికల్పన, శిక్షణశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధికల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్‌కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహి ంచారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసా గుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టీ.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్‌లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.రాష్ట్రంలో దాదాపు 45 ఏటీసీలను గ్రామీణ ప్రాంత నియోజక వర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాక పోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణా ళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువ తకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశా లలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు.కలెక్టర్ బీ.ఎం. సంతోష్ మాట్లా డుతూ జిల్లాలోని అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏ.టీ.సీల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న మూడు ఎకరాల స్థలాన్ని గుర్తించడం జరిగిం దని, పూర్తి వివరాలతో కూడిన నివేదికను సోమవారం లోపు పంపిస్తామని తెలిపారు. జూమ్‌మీటింగ్‌లో అదనపుకలెక్టర్ లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

– అదనపు కలెక్టర్ నర్సింగరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

స్వచ్ఛ గద్వాల లక్ష్యంగా.. పారిశుధ్య సదుపాయాలను మెరుగుపరిచి, పట్టణాన్ని శుభ్రమైన వాతావరణంతో అభివృద్ధి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల మున్సిపాలిటీలో పలు వార్డులను సందర్శించి, పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రజలఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచేలా శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. తదుపరి, కేటీ దొడ్డి మండలంలోని కుచినెర్ల గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి, అక్కడ నర్సరీల నిర్వహణ, పరిశుభ్రతలను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో..
హోలీ పండగను జరుపుకోవాలి : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను సంప్రదాయ రంగులను ఉప యోగించి ఎదుటివారికి ఇబ్బంది కలుగకుండా జరుపుకోవాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు సూచించారు.

పోలీస్‌ల సూచనలు , జాగ్రత్తలు

శుక్రవారం 6:00 గంటల నుంచి 12 గంటల వరకు హోలీ పండుగ జరుపుకోవాలని, సురక్షితమైన రంగులను ఉపయోగించాలని, హానికరమైన రసాయనాలున్న రంగులను వాడవద్దని, ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు వాహనాలపై రంగులు లేదా రంగుల నీటిని విసరడం నిషేధించబడిందని పేర్కొన్నారు. ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని, నీటి బెలూన్లు, గాజు పొడి కలిపిన రంగులు వాడరాదని, ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచే యడం తీవ్రంగా నేరంగా పరిగణించబడుతుందన్నారు. పబ్లిక్ రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధం అని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం, చట్టవిరుద్ధం అన్నారు. ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలను సమూహాలుగా తరలించడం, వీధుల్లో అవాంఛిత రీతిలో తిర గడం అనుమతించబడదని, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్లకు ఫోన్ చేయాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలని కోరారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రజలకు అసౌకర్యం లేదా ప్రమాదం కలిగించే ఏ చర్యైనా కఠినంగా ఎదుర్కొనబడుతుందని తెలి పారు.పై ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

జీ.హెచ్.ఎంకు ఘన సన్మానం



నవతెలంగాణ - ఇటిక్యాల

జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల పనిచేసి ప్రమోషన్‌పై అదే పాఠశాలకు వచ్చిన జీహెచ్‌ఎం టీ. పగుంటాన్నను ప్రధానోపాధ్యాయులు ఏ. విజయ భాస్కర్ ఆధ్వర్యంలోగురువారం ఘనంగా సన్మానించారు. గతంలో ఈ పాఠశాలలో విధులు నిర్వహించారు ఇదే పాఠశాలల విద్యార్థులు ప్రస్తుతం ఇదే పాఠశాలలో జీ.హెచ్.ఎం పదోన్నతిపై రావడం చాలా సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, శ్రీనివాస్ రెడ్డి, బీచుపల్లి, రేణుక భాయ్ , సురేఖ , లింగారెడ్డి , బీసన్న , రఘు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదినం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ ఐజ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు, రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పక్షపాతి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం, విద్యల 46శాతం, ఉద్యోగాలు 46శాతం ఇంప్లిమెంట్ చేయాలని నిరంతరం పోరాటం చేస్తున్న కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ విష్ణు , నాయకులు టౌన్ మాజీ ప్రెసిడెంట్ కురువ వీరేష్, చాకలి గోపాల్, మాధవ్, రాజు, మెడికల్ మధు, యాసిన్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి



నవతెలంగాణ - గట్టు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని పంచాయతీ కార్యద ర్శుల నిధులు విడుదల చేయాలని పంచాయతీ కార్యద ర్శులు ఎంపీడీవో చెన్న య్యకు గురువారం వినతిపత్రం అంద జేశారు. గతంలో గ్రామ పంచాయతీలో చేసిన వివిధ పనులను సంబంధించిన బిల్లులు సొంతంగా ఖర్చు చేసినప్పటికీ వాటికి ఇప్పటివరకు తమకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థిక భారంగా ఉందని ఎంపీడీవోకు వివరించారు. ఇకమీదట చేపట్టే పనులకు సంబం ధించిన బిల్లు లు ఆర్థిక వనరులు చెల్లించాలని, లేనిచో ఇకముందు వేరే ఏ పనులు చేపట్టే స్థితిలో లేమని తెలిపారు. ఆర్థిక వనరులు కల్పించాలని ఎంపీడీఓను కోరారు.

జూనియర్ లెక్చరర్‌గా జీ. రాఘవేంద్ర



నవతెలంగాణ - గట్టు

హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో జీ. రాఘవేంద్ర ఆర్థిక శాస్త్రం జూనియర్ లెక్చరర్‌గా ప్రభుత్వ జూనియర్ కాలేజ్, మల్దకల్ కు నియమితులయ్యారు. ఈ నియామక ఉత్తర్వులను తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి . రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. రాఘవేంద్ర తన ఇంటర్మీడియట్ విద్యను మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పూర్తి చేయ డంతో అక్కడే లెక్చరర్‌గా విధులు నిర్వహించే అవకాశం రావడం ఆయనకు ఎంతో గౌరవ ప్రదంగా మారింది. ప్రస్తుతం ఎంజేపీటీబీసీ డబ్ల్యూఆర్ జేసి బాయ్స్, యాకుత్ పురా లో ఆర్థిక శాస్త్రం జూనియర్ లెక్చరర్‌గా పని చేస్తున్న రాఘవేంద్ర, గత సంవత్సరం మొత్తం 4 ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. నల్లగొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎం జీ యూ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఒక పేద గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన రాఘవేంద్ర కృషితో గొప్ప విజయాలను సాధించడం పట్ల కుటుంబ సభ్యు లు, గ్రామస్తులు , మండల ప్రజలు ఆయన్ని అభినందించారు.

చివరి ఆయకట్టుకు సాగునీరు చేరాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

చివరి ఆయకట్టుకు సాగు నీరు చేరే విధంగా చర్యలు చేపట్టాలని , సాగునీటి సరఫరా సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కేటీ దొడ్డి మండలం కొండాపురం గ్రామంలో నీటి కొరతతో ఎండిపోతున్న పంటలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పొలాల్లో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించారు. వరిపైర్లు నీటి కొరత కారణంగా తీవ్రంగా ప్రభావితమవుతున్నట్లు గుర్తించారు. ర్యాలంపాడు ఎడమ ప్రధాన కాలువ 104 ప్యాకేజీ పరిధిలోని కొండాపురం, గువ్వలదిన్నె, మైలగడ్డ గ్రామాల వద్ద కాలువ ప్రవాహాన్ని, నీటి సరఫరా పరిస్థితిని పరిశీలించారు. కాలువలో నీటి విడుదల, పంపిణీ విధానం, ఆయకట్టు పరిధిలోని ప్రాంతాలకు నీరు చేరుతున్న తీరును తెలుసుకునేందుకు అక్కడి పంపింగ్ స్టేషన్లు, పంపిణీ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడి రైతుల అభ్యర్థన మేరకు తక్షణమే సాగునీటిని కాలువల్లోకి విడుదల చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కాలువల ద్వారా సరఫరా అవుతున్న నీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు కూడా అందేలా సమతుల్యతను పాటించాలనీ సూచించారు. కాలువల ద్వారా నీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు చేరకుండా ఎగువ ప్రాంతాల్లోని రైతులు మోటార్లు, పంప్ సెట్లు ఉపయోగించి నీటిని వినియోగిస్తున్న పరిస్థితిని కలెక్టర్ పరిశీలించారు. ఇలా కాకుండా కాలువల వెంట నీటి వినియోగాన్ని సమతుల్యంగా నిర్వహించే విధంగా చూడాలన్నారు. నీటి ప్రవాహం చివరి ఆయకట్టు వరకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని, వారి పంటలను కాపాడేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. తక్షణమే అవసరమైన చర్యలు తీసుకొని సాగునీటి సరఫరా పద్ధతులను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ.ఈ రహీముద్దీన్, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏడీఏ సంగీత లక్ష్మి ,విద్యుత్ శాఖ ఎ.డీ. రమేష్ బాబు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మార్చి 19లోపు ఓటర్ జాబితా సవరణ

• రాష్ట్రముఖ్యఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్‌డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి పౌరుడికీ ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశా లపై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ బీ.ఎం. సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువతీ, యువకులకు శిక్షణ

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో ఒక నెల నాన్ రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ కార్యక్రమం ఇస్తున్నట్లు టీజీబీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె. రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి బీసీ అభ్యర్థులు మాత్రమే అర్హులని, డిగ్రీపూర్తయి 26 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్నవారు www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా ఈ నెల 15 నుంచి వచ్చే నెల ఏప్రిల్ 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ఏప్రిల్ 12న ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తారని, ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేసి ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్మెంట్ అవకాశం కల్పిస్తారని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రా మీణ ప్రాంతంలో రూ. 1.50 లక్షలు , పట్టణ ప్రాంతంలో రూ .2.00 లక్షల లోపు ఉండాలని సూచించారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్ 040293031301 లేదా 9985434941 ను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - గట్టు

నేడు ఆలూరు సబ్ స్టేషన్‌లో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ చిన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాలో బాగంగా శుక్రవారం 33/11 కే.వీ ఆలూరు సబ్ స్టేషన్‌లో కొత్తవి ఏర్పాటు చేయడం జరుగుతుంది. పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పారలల్ ఆపరేషన్ కొర్కై బస్ కపులర్ ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నందుకు 33/ 11 కేవీ ఆలూరు సబ్ స్టేషన్ పరిధిలోని ఆలూరు, తుమ్మలచెరువు, బింగిదొడ్డి తాండా, నల్లగట్టు తండా వాయాలకుంట తండా గ్రామాలకు మధ్యాహ్నం 3గంటల నుంచి గంటల నుంచి 5:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - మల్దకల్



మండలంలోని మంగంపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. డీఈవోగా లావణ్య, ఎంఈఓగా ఇందుగా,హెడ్మాస్టర్‌గా శివకృష్ణ, ఉపాధ్యాయులుగా హరిత , భార్గవి, కృష్ణవేణి, శిరీష , అశ్విని , వీరేశ్వరి, అజయ్, లక్ష్మీనారాయణ, శివలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఉపాధ్యాయులు లక్ష్మి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రాథమిక హెడ్ స్టర్ రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంఈఓగా, కలెక్టర్‌గా, ప్రధానో పాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధి ంచారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాంబాబు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం డీ. రంగన్న , శశికళ , మధు , సంధ్యా , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి : బీఆర్ఎస్‌వీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గురుకులాల్లో మృతి చెందిన విద్యార్థులకు తక్షణమే ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం అసెంబ్లీలో గవర్నర్ చేత అబద్ధాలు మాట్లాడించడమే కాకుండా, స్వయానా ఒక రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చావును కోరుకోవడం ప్రస్తుతం సీఎంకు తగదని హెచ్చరించారు. తక్షణమే ఈ బడ్జెట్ లో 15 శాతం విద్యా రంగానికి కేటాయించాలన్నారు. విద్యా శాఖ మంత్రిని నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలన్నారు. యువవికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డ్ ఇవ్వాలన్నారు. చేయూత పథకం కింద ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు నెలకు రూ. 2500 రూపాయలు, చదువుతున్న విద్యార్థినులకు స్కూటీలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను మోసం చేసి జాబ్ కాలెండర్ అని జోక్ క్యాలెండర్‌గా మార్చారని అన్నారు. 12,000 ఉద్యోగాలు ఇచ్చి 55 వేల ఉద్యోగాలు ఇచ్చినామని చెప్తా ఉంటే మందికి పుట్టిన బిడ్డ మా బిడ్డ అని చెప్పుకున్నట్లు ఉందని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో 1,62,000 ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని ప్రశ్నించారు. 420 హామీలు.. 420 గా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి అని, ఈ రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలకు రైతుల ఆత్మహత్యలకు ముమ్మాటికి కాంగ్రెస్ సర్కార్ బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో టవర్ మక్బూల్, మాధవ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇందువాసిలో సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఇందువాసి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన రూ. 40 లక్షలతో సీసీరోడ్ పనులకు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్‌గౌడ్ , మాజీ ఎంపీపీ జే.విజయ కుమార్ భూమి పూజ చే శారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. గురువారం ఇందువాసి గ్రామంలో ఇంజమ్మ దేవాలయం నుంచి గుట్ట కింది వరకు రూ.40 లక్షల సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేసి పనులు లను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఈ సీసీరోడ్డు వేయడం వల్ల ఇంజమ్మ దేవాల యంకు వెళ్లే భక్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. దేవాలయం అభివృద్ధితో పాటు భవిష్యత్‌లో మంచి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందే అవకాశాలు న్నాయన్నారు. గ్రామాల్లో సీసీరోడ్లు వేయడంతో గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు. గుత్తేదారు సకాలంలో నాణ్యతతో కూడిన రోడ్డు వేయాలని ఆదేశించారు. ఇప్పటికే మండలంలో మంజూరైన సీసీరోడ్డు పనులను ఈ నెల చివరికల్లా అన్ని పనులను పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జే. బసవరాజ్ గౌడ్ , జే. వీరేష్ గౌడ్ , మాజీ సర్పంచ్ దుల్లయ్య , మాజీ ఉప సర్పంచ్ తిమ్మప్ప , సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ గౌడ్ , నాయినీ మునెప్ప, గురు రమేష్ , నాగలదిన్నె నర్సింహులు , నాయినీ రామయ్య, రమేష్ అర్జున్, మైబు, ఖాజా , పెద్ద నరసప్ప, మేకల వెంకటేష్, మొద్దు గురుపాద, ముద్దు రాముడు, గంగం బాయ్ బోడెన్న , తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

17నుంచి లెప్రసీ ఇంటింటి సర్వే నిర్వహించాలి

• డాక్టర్ టీ కే రమేష్



నవతెలంగాణ - గట్టు

ఈ నెల 17వ నుంచి 30 తేదీ వరకు లెప్రసీ సర్వే ఉంటుందని, ఆశావర్కర్లు ఇంటింటి సర్వే నిర్వహించాలని డాక్టర్ టీ కే రమేష్ అన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టీ.కే రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఆశా వర్కర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతే కాకుండా కుష్టి వ్యాధి మొదటి స్టేజ్ నుంచి గ్రహించాలని అన్నారు. పుష్యవేదిక లక్షణాలు మచ్చలు, స్పెషల్ లేక పోవడం వలన గుర్తించాలన్నారు. ప్రతి ఆశావర్కర్ కూడా అందు బాటులో ఉండి ఇంటింటి సర్వే నిర్వహించా లన్నారు. ఎవరికైతే మొదటి స్టేజి ఉందో ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

6

ఉమ్మడి మహబూబ్‌నగర్

శుక్రవారం | మార్చి, 14.2025 | www.navatelangana.com

పెండింగ్‌లో ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కారం చేయాలి: కలెక్టర్

నవ తెలంగాణ వనపర్తి



ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం తెలంగాణ ఎన్నికల సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి హాజరయ్యారు. సీఈఓ మాట్లాడుతూ మార్చ్ 19 లోపు ఈఆర్వో స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం పూర్తిచేయాలని చెప్పారు. మార్చి 22 లోపు జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను మార్చి 21 లోపు పరిష్కరించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో వారి నుంచి వచ్చే అభ్యంతరాలను స్వీకరించి పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ కిషన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ కోసం సంతకాల సేకరణ



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం దగ్గర గురువారం ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రజా ప్రతినిధులకు,ఉన్నతాధికారులకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం పట్టణంలోని ప్రముఖులతో, మండల పరిధిలోని ప్రజలతో, సంతకాల సేకరణ కొనసాగుతున్నది.ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలో వివిధ వర్గాల వారితో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట నరసింహారావు, మనీ వర్ధన్ రెడ్డి,ఎండి రఫీక్, శ్రీకాంత్, జి వంశి, జి అశోక్, దామోదర్, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన రోజు వేడుకల్లో మాజీ ఎంపీపీ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారేడు మాన్ దిన్నే గ్రామానికి చెందిన మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రధాన అనుచరుడు బోల్గం నవిన్ ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన కుమారుడు బాబు మొదటి పుట్టిన రోజు వేడుకల్లో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొన్నారు. చిరంజీవి బాబును అక్షింతలు వేసి ఆశీర్వదించినారు. అలాగే నవీన్ తల్లిదండ్రుల 33 వ పెళ్ళిరోజు సందర్భంగా కేక్ కటింగ్ ఘనంగా పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గారి వెంట తాజా మాజీలు సీనియర్ నాయకులు యువకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం..

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలోని రామన్ కాన్వెంట్ పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

15 న భీమ్ దీక్షను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ వెల్దండ

స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు తకొండపల్లిలో జరిగే భీమ్ దీక్ష లను విజయవంతం చేయాలని వెల్దండ స్వేరోస్ నాయకులు దుబ్బ నాగేష్ అన్నారు. గురువారం భీమ్ దీక్ష గోడపత్రికను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్వేరోస్ నాయకులు విడుదల చేశారు. ఈకార్యక్రమంలో స్వేరో నాయకులు దుబ్బ నాగేష్, జంగిలీ నిరంజన్ , కాటిక రామస్వామి మాట్లాడుతూ.. స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు తకొండపల్లిలో జరిగే భీమ్ దీక్ష లను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి మండలంలోని స్వేరో నాయకులు , యువకులు, విద్యార్థి నాయకులు , విద్యావేత్తలు పెద్ద ఎత్తున తరలి విజయవంతం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య ,మాజీ జెడ్పిటిసి జంగయ్య నాయకుడు , జగదీష్ , యాదగిరి, అశోక్ ,శీను, శశి ,డాక్టర్ రాజు, తిరుపతి తదితరులు ఉన్నారు..

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే పవిత్ర భీమ దీక్షను విజయవంతం చేయాలని స్వేరో సీనియర్ నాయకులు గిద్ద విజయ్ కుమార్ అన్నారు. గురువారం స్వేరో నెట్వర్క్ మండల అధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో భీమ్ దీక్ష వాల్ పోస్టర్ ను తహసీల్దార్ రామకృష్ణయ్య తో కలసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరో సీనియర్ నాయకులు గిద్ద విజయ్ కుమార్ ,నరేష్ ,స్వేరో రవి స్వేరో అంజి స్వేరో విజయ్ కుమార్, స్వేరో తదితరులు వున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్

- ప్రయాణికుల దాహార్తిపై ధ్యాస లేని ఆర్టీసి అధికారులు
- మార్కెట్ గోదాం ప్రమాద నిందితులెవరో తెలిసినా ఎందుకు పట్టుకుంటలేరు?
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



నవతెలంగాణ పెబ్బేరు

ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ చేస్తున్నామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా గురువారం పెబ్బేరు పట్టణానికి విచ్చేసిన ఆయనకు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు చేసి మార్నింగ్ వాక్ ప్రారంభించారు. సుభాష్ చౌరస్తాలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి పెబ్బేరు మార్కెట్ యార్డులో ఏడాది క్రితం కాలిపోయిన గోదాంను పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండును సందర్శించి ప్రయాణికులతో మాట్లాడి, తాగునీటిని పరిశీలించారు. అక్కడి నుంచి సర్వే నంబర్లు 455, 456లలో బీసీలు వేసుకున్న ప్లాట్ల రాళ్లను పట్టణానికి చెందిన ఇద్దరు రెడ్డి సామాజిక వర్గం వారు పీకేస్తున్నారని ఫిర్యాదులు అందడంతో ఆ ప్లాట్లను ఆయన పరిశీలించి రాళ్లు పాతించారు.అనంతరం రాచాల మాట్లాడుతూ మార్కెట్ యార్డు గోదాంలు కాలిపోయి సంవత్సరం కావస్తున్నా పెబ్బేరు పోలీసులు ఎందుకు పట్టుకోవడం లేదని ప్రశ్నిం చారు. కాలిపోయింది ప్రభుత్వ ఆస్తి కనుక డబ్బులు రావని, ప్రైవేటు ఆస్తులైతే నేరస్థుల వద్ద, బాధితుల వద్ద రెండు వైపుల నుంచి లంచం తీసుకోవచ్చు.. దీనికైతే ఎవరూ లంచం ఇవ్వరని పెబ్బేరు ఎస్సై నిందితులను పట్టుకోవడం లేదని ఆరోపించారు. నిందితులకు అండగా ఉంటున్న నాయకులు ఎవరు? ఆ నేతలెవరో తేల్చాలని డిమాండు చేశారు. దీనిపై కొత్తకోట సీఐ, వనపర్తి డీఎస్పీ, ఎస్పీలు నోరు మెదపడం లేదని, అందుకే పెబ్బేరు ఎస్సైపై రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవడానికే గోదాంలను కాల్చారని, ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయవద్దని కోరారు. అదేవిధంగా లంచావతారి అయిన పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డిపై విచారణ జరిపి ఆయనను సస్పెండ్ చేయాలని కోరారు. పెబ్బేరు ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆర్టీసీ అధికారులపై ప్రయాణికుల భద్రతపై ధ్యాస లేదని, వారికి ఎదురవుతున్న ఇబ్బం దులపై దృష్టి పెట్టడం లేద న్నారు. పెబ్బేరు మున్సిపాటీలోని సర్వే నంబర్లు 455, 456లలో ప్లాట్లు కొన్న యజమానులు రాళ్లు పాతుకుంటే వాటిని పెబ్బేరుకు చెందిన నరసింహా రెడ్డి, వర్ధన్ రెడ్డి(సచివాలయంలో హోంశాఖ ఉద్యోగి) తొలగించగా వాటిని స్వయంగా యజమానులతో రాచాల యుగంధర్ గౌడ్ పాతిం చారు. అధికారం చేతిలో ఉందని వర్ధన్ రెడ్డి అనే వ్యక్తి మాటిమాటికి ప్లాట్ల యజమానుల జోలికి వస్తే ఊరుకునేది లేదని, అతనిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చూస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో బీసీ జెఎసి నాయకులు పాల్గొన్నారు.

బైరాపూర్ బ్రిడ్జి ఎందుకు ప్రారంభించడం లేదు..

వెల్దండ :గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన బైరాపూర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నేటి ప్రభుత్వం ఎందుకు చేపట్టడం లేదని బైరాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దార్ల కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ .9 కోట్ల ప్రతిపాదాలను పంపడం జరిగిందని అప్పటి ప్రభుత్వం దాదాపు మూడు కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఆ టెండర్లలో ఎస్ఎస్ఆర్ కంపెనీ పీరీట అర విండ్ రెడ్డి కంది అనే కాంట్రాక్టర్ టెండర్ దక్కించు కోవడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి పదిహేను నెలలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం లో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఈ సమా వేశంలో బీఆర్ఎస్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజ్, పాల్గొన్నారు.

మూడవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి.

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని డాక్టర్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం రోజుకు మూడవ రోజుకు చేరింది. కార్యక్రమంలో మండల కో ఇన్చార్జి బొల్లె రామకృష్ణ,కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు పాటల నరసింహ, ఎమ్మార్పీఎస్ చిన్న కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు చెల్లపాటి విష్ణు,చిన్న కార్మాముల గుమ్మకొండ శ్రీనివాస్. పడాల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలో గాంధీజీ నందు గురువారం ఏసీ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధం చేయకుండానే గ్రూప్ వన్ ఫలితాలు వెంబడిం చడంపై,రిలే నిరాహార దీక్షలు కొనసా గిస్తున్నారు. ఈ కార్యక్రమానికి దండు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఆత్మకూరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దండు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు డాక్టర్ కృష్ణ, జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి సోంబాబు, జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు దండు రామకృష్ణ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు అజ్జపాగ లక్ష్మణ్, సీనియర్ నాయకులు కట్టల మిషన్ రాజు, రేవల్లి శ్రీను,బాబు జగ్జీవన్ రావ్ కమిటీ అధ్యక్షులు టి. జానకి రాములు, అంబేద్కర్ నగర్ యువజన సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

వనపర్తి రూరల్‌లో..



వనపర్తి రూరల్ : ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ నందు రిలే నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరుకున్నది.కార్యక్రమంలో గంధం గట్టయ్య, తగుల వెంకటస్వామి, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు ఎద్దుల వెంకటేష్, పెబ్బేరు మండల అధ్యక్షులు అడ్డాకుల పవన్ కళ్యాణ్, వేణు, గంధం శివకుమార్, పరశురాములు తదితరులు ఉన్నారు

ఎల్ఆర్ఎస్ రుసుము 25 శాతంను సద్వినియోగం చేసుకోవాలి

- మార్చి 31 లోపు చెల్లించాలి
- ఎంపీడీవో కొండన్న

నవ తెలంగాణ- మరికల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ 25% ను సద్వినియోగం చేసుకోవాలని గురువారము ఎంపీడీవో కార్యాలయం నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కొండన్న, ఎం పి ఓ పావని మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్ రుసుముపై 25% రుసుమును, ఎల్ఆర్ఎస్ 1000 రూపాయలు కట్టినటువంటి ప్లాట్ యజమానులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, మార్చ్ 31 తేదీలోపు రుసుమ చెల్లించినట్లయితే 25% రాయతీ కల్పించబడినని తెలిపారు. గురువారం నాటికి 13 ప్లాట్ యజమానులు ఎల్ఆర్ఎస్ కట్టినట్లు తెలిపారు. ప్లాట్ యజమానులు, ప్రతి ఒక్కరూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కొండన్న, పావని కోరారు. మరికల్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్యాం సుందర్ రెడ్డి,10 గ్రామ పంచాయతీ సెక్రటరీలు, అఖిలపక్ష నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ- దామరగిద్ద

మండలంలో మొగల్ మడక వాగ్దేవి పాఠశాల లో "స్వయం పరిపాలన దినోత్సవం" గురువారం జరిగింది. ప్రిన్సిపల్ గా సందీప్. వైస్ ప్రిన్సిపల్ గా అక్షయ. కలెక్టర్ గా మోహన్ . డిఈఓ గా నందిని,.డిప్యూటీ డి ఓ గా శివ. ఎంఈఓగా గౌతమి, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రతిభ ను చాటారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు సంస్కృతిక కార్యమాలు నిర్వహించారు.. పలువురు గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు.

ఘనంగా గరుడ పతాక ధ్వజారోహణం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

వట్టెం వెంకన్న స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో రెండవ రోజు గురువారం భక్తుల కోలాహల మధ్య గరుడ పతాక ధ్వజారోహణం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సందడి ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఆలయ అర్చక బృందం శ్రీమన్నారాయ ణాచార్యుల ఆధ్వర్యంలో ఉదయాన్నే హోమశాలలో ప్రత్యేక యజ్ఞం, గరుడ పతాక ధ్వజారోహణం, సంతాన ప్రాప్తి కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దంపతులతో పల్లకి సేవ నిర్వహించి పవిత్ర గరుడ ప్రసాదం అందజేశారు.అలయ అభివృద్ధి కమిటి చైర్మన్, స్టేట్ బార్ కౌన్సిల్ చైర్మన్ అనంత నరసింహ రెడ్డి, కొర్త చంద్రారెడ్డి, సందడి నరేందర్ రెడ్డి, సందడి రామ చంద్రారెడ్డివడ్ల భాస్కరాచారి, చెన్న కృష్ణారెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.